WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాదరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన... తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
94940 54338

PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ,రంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 08, ఎడిటర్,చెరుకు ఉపేందర్, పేజిలు : 8, వెల రూ. 5, బుధవారం - 10 - జూన్ - 2025

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం.. ఒకేసారి 479 డ్రోన్లతో దాడి!



ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రత పెరుగుదల
మూడేళ్ల యుద్ధంలో ఎన్నడూ లేనంతగా 479 డ్రోన్లు, 20 క్షిపణులతో దాడి
మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రాంతాలే లక్ష్యంగా దాడులు
277 డ్రోన్లు, 19 క్షిపణులను కూల్చేశామన్న ఉక్రెయిన్ వాయుసేన

## అదానీ పోర్టుకు ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ నౌక

విళింజం పోర్టుకు చేరుకున్న ఎంఎస్‌సీ ఇరీనా




24,346 టీఈయూల భారీ సామర్థ్యంతో రికార్డు సృష్టించిన నౌక
నేటి వరకు అదానీ పోర్టులోనే నౌక
ఆసియా-యూరప్ వాణిజ్య మార్గాల్లో ఈ నౌకది కీలక పాత్ర

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్ రావు



అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన ప్రభాకర్ రావు
సిట్ విచారణకు హాజరు
ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్ రావు
సుప్రీంకోర్టు ఆదేశాలతో దర్యాప్తునకు సహకారం

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 182 కోట్ల జీరో టిక్కెట్లు జారీ -మల్లు భట్టివిక్రమార్క



- తెలంగాణలో మహిళలకు రూ. 182 కోట్ల విలువైన జీరో టికెట్లు జారీ
- మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ. 6,088 కోట్లు చెల్లించిన ప్రభుత్వం
- సూర్యాపేట ఆర్టీసీ డిపోలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి

# తొలిసారి ఎమ్మెల్యే.. తొలిసారే మంత్రి..

- వ్యవసాయ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి..
- కుటుంబంలో అందరూ విద్యావంతులే..
- తొలిసారి ఎమ్మెల్యే.. తొలిసారే అమాత్యగిరి
- గతంలో ఎల్లారెడ్డి, పి.చంద్రశేఖర్, పులి వీరన్న, చిత్తరంజన్‌దాస్, శ్రీనివాసరావుకు అవకాశం
- బీసీ వర్గాలతో పాటు ఉమ్మడి పాలమూరు కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు



మహబూబ్‌నగర్: రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో మరో పాలమూరు వాసికి చోటు దక్కింది. వ్యవసాయ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి.. అంచెలంచెలుగా ఎదిగిన మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని అమాత్య పదవి వరించింది. ఈ మేరకు హైదరాబాద్ రాజ్‌భవన్‌లో ఆదివారం ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు మంత్రి పదవి రావడంతో బీసీ సంఘాలతో పాటు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ పరిధిలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్నారు. తాజాగా వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కడం పాలమూరుకు వరమని ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

తొలిసారి ఎమ్మెల్యే.. తొలిసారే మంత్రి..

2023 ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వాకిటి శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి పోటీచేసి గెలుపొందారు. తొలిసారి ఎమ్మెల్యే అయిన ఆయన.. వెంటనే మంత్రి మిగతా..2లో

## కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్ రావు



- కాళేశ్వరంపై 40 నిమిషాల పాటు హరీశ్ రావు విచారణ.. సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్చినట్లు వెల్లడి
- సుమారు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్
- ప్రాజెక్టు రీడిజైన్‌కు గల కారణాలను వివరించిన హరీశ్
- తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడం, మహారాష్ట్ర అభ్యంతరాలే ప్రధాన కారణాలని వెల్లడి

హైదరాబాద్, : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు నేడు హాజరయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు సాగిన ఈ విచారణలో ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు దారితీసిన పరిస్థితులు, బ్యారేజీల నిర్మాణం, మిగతా..2లో

## కొమ్మినేని అరెస్ట్ పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర

- జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అరెస్టును ఖండించిన సజ్జల రామకృష్ణారెడ్డి
- ఇదంతా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజ్డ్ కుట్ర అని తీవ్ర ఆరోపణ
- టీవీ చర్చలో ఓ విశ్లేషకుడి వ్యాఖ్యతో వివాదం మొదలైందని వెల్లడి
- సాక్షి మీడియా, వైసీపీ క్షమాపణ చెప్పినా టీడీపీ వదల్లేదని వ్యాఖ్య
- లోకేశ్ ట్వీట్ తర్వాతే కుట్రపై అనుమానం బలపడిందని సజ్జల వెల్లడి



- సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ రాద్ధాంతం అని విమర్శలు

అమరావతి,: సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ అనుబంధ ప్రచార సంస్థలు పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర అని ఆయన ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ ఉదయం ఒక టీవీ చర్చా కార్యక్రమంలో జరిగిన చిన్న సంఘటనను అడ్డం పెట్టుకుని, మూడు రోజులుగా రాద్ధాంతం చేసి, దాని పరాకాష్ఠగా కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్ట్ చేయించారని సజ్జల ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ ఉదయం సాక్షి ఛానల్‌లో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలే ఈ వివాదానికి మూలమని సజ్జల మిగతా..2లో

# కొమ్మినేని అరెస్ట్‌పై వైఎస్ జగన్ స్పందన

- ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్న మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి
- టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు
- కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం (జూన్9న) ఉదయం హైదరాబాద్ తన నివాసంలో ఉన్న సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని ఏపీ ప్రభుత్వం అక్రమంగా మిగతా..2లో

# ఇప్పటికీ వారిలో మార్పు లేదు... ఇక ఊరుకోను: మంత్రి నారా లోకేశ్

నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్న నారా లోకేశ్
ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదిలేదని వెల్లడి
సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతామని వ్యాఖ్యలు
పార్వతీపురం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్



అమరావతి,: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరం ఒక కుటుంబం. కోటిమంది సభ్యులున్న కుటుంబం... కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగకపోవచ్చు... నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. పార్వతీపురం సమీపంలోని చినబొండపల్లిలో టీడీపీ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ.... "ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పు కన్పించడం లేదు, ఈ విషయాన్ని సీరియస్ గా మిగతా..2లో

## మహిళలు నిరసన తెలుపుతుంటే 'సంకరజాతి' అంటారా?



మహిళలను కించపరిచేలా వైసిపి నేతలు, సాక్షి జర్నలిస్టుల వ్యాఖ్యలపై లోకేశ్ స్పందన
నిరసన తెలిపిన మహిళలను "సంకరజాతి" అనడంపై తీవ్ర ఆగ్రహం
"తలపండిన" సాక్షి జర్నలిస్టులు మహిళలను "వేశ్యలు" అన్నారని ఆరోపణ
మహిళల జోలికి వస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని లోకేశ్ హెచ్చరిక

## పిఠాపురంలో నిరుద్యోగులకు పవన్ కల్యాణ్ గుడ్ న్యూస్ ..



ప్రతి మూడు నెలలకు ఒకసారి పిఠాపురంలో ఉద్యోగమేళ నిర్వహిస్తామన్న పవన్ కల్యాణ్
325 మంది ఎలక్ట్రీషియన్లకు సేఫ్టీ కిట్లను అందజేసిన పవన్ కల్యాణ్
ఎలక్ట్రీషియన్లు కచ్చితంగా రక్షణ పరికరాలు వాడాలని సూచించిన పవన్

ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

మంగళవారం - 10 - జూన్ - 2025

### ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెల

# నిర్మాణాలను వేగవంతం చేయండి



(సబ్ ఎడిటర్ డి శ్రీనివాసులు కందుకూరు) : ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గుడ్లూరు మండలంలోని మొగల్లూరు , గ్రామంలో ఎమ్మార్పీఎస్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశాన్ని ఉద్దేశించి మహాజన సోషలిస్ట్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి రావినూతల ముత్తు మాదిగ మాట్లాడుతూ గ్రామ, మండల నిర్మాణాలను, ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెల నిర్మాణాలను వేగవంతం చేయాలని, 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామం లో అంగరంగ వైభవంగా జరపడానికై కందుకూరు నియోజకవర్గ సమావేశం ఈనెల 11వ తేదీ ఉదయం10 గంటలకు కందుకూరు ఆది ఆంధ్ర కాలనీలో జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఎంఎస్ పి జాతీయ అధ్యక్షులు, మరియు ప్రకాశం జిల్లా ఇంచార్జ్ సొట్ట నరేంద్ర బాబు మాదిగ, ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు, ప్రకాశం జిల్లా కో ఇన్చార్జి తోరటి ఆనంద్ మాదిగ, ప్రకాశం జిల్లా ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు మరియు ప్రకాశం జిల్లా కో ఇంచార్జ్ కత్తి ఐజక్ మాదిగ, ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఈ కార్యక్రమానికి కందుకూరునియోజకవర్గ ఆయా మండల కమిటీ నాయకులు, అన్ని గ్రామ అధ్యక్షులు, తప్పకుండా హాజరయ్యేలా , ప్రత్యేక చొరవ చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గౌడపేరు కాంతారావు మాదిగ, ఎమ్మార్పీఎస్ గుడ్లూరు మండల నాయకులు అక్కిలగుంట కిషోర్ మాదిగ , అక్కిలగుంట మోసే మాదిగ, శివ మాదిగ, రమేష్ మాదిగ, నరేష్ మాదిగ, వెంకయ్య మాదిగ, పొందియ్య మాదిగ, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

### కరేడులో పచ్చని పంటల పండే

# పొలాలను నాశనం చేయకండి

### చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పొల్యూషన్ ఏర్పడుతుంది
### బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



ఉలవపాడు జూన్ 9:- ఇండో సోలార్ మరియు భారత్ పెట్రోలియం పరిశ్రమల కొరకు రెండు మూడు రోజులలో నోటిఫికేషన్ వస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం ఉన్నందున ప్రభుత్వం వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని ఎడల వేలాది మంది రైతులు మరియు ప్రజలు తీవ్రమైన ఉద్యమ బాట పట్టవలసి వస్తుందని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో హెచ్చరించారు ఈ భారీ పరిశ్రమల వలన సుమారు 10 గ్రామాలు రైతులు మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని పొల్యూషన్ ఏర్పడి రోగాల పాలై ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తాయని సస్యశ్యామలంగా రాష్ట్రంలోని ఉలవపాడు మామిడికాయలు అంటే ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నటువంటి మామిడి తోటలు సైతం పొల్యూషన్ వలన తీవ్రంగా నష్టం జరుగుతుందని ఉలవపాడు మండల పరిసర ప్రాంతాల ప్రజల అందరికీ కూడా పొల్యూషన్ వలన ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్యేకమైన దృష్టి పెట్టి పరిశ్రమలను పచ్చని పంట పొలాల్లో ఏర్పాటు చేయవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద డిమాండ్ చేయవలసిందిగా నాగేశ్వరరావు కి విజ్ఞప్తి చేస్తున్నామని అలా జరగని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చి పచ్చని పంట పొలాలను భారీ పారిశ్రామికవేతలకు వేల ఎకరాలను కట్టబెట్టడం ఏమిటి అని ప్రశ్నించారు ముఖ్యంగా అధికారంలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు మరియు ప్రతిపక్ష పార్టీలో ఉన్నటువంటి నాయకులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు ప్రజలకు మద్దతు ఇవ్వవలసినదిగా ఉద్యమానికి బాసటగా నిలవవలసినదిగా శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ప్రజల వ్యతిరేకతను అర్థం చేసుకోకుండా నోటిఫికేషన్ గానీ ఇస్తే ప్రజలు ఉద్యమానికి శ్రీకారం చుట్టుబోతున్నారని ఉద్యమాన్ని ఆపాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతుల మంచితనాన్ని అర్థం చేసుకోకుండా ఏకపక్షంగా ప్రజలకు వ్యతిరేకంగా పరిశ్రమలు గాని బలవంతంగా ఏర్పాటు చేయాలని చూస్తే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని శ్రీనివాసులు తెలిపారు. రెండు మూడు రోజుల్లో రానున్నటువంటి నోటిఫికేషన్ నిలుపుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థిని విద్యార్థులను అభినందించిన
## టిఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగుర్వలి



ప్రజా మార్పు (సబ్ ఎడిటర్ డి శ్రీనివాసులు కందుకూరు): కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థుల ఈ ఏ పి సి ఈ టి -2025 లో విజయ కేతనం ఎగుర వేశారని చెలియా చేయుటకు ఆనందిస్తున్నాం. ఇంజనీరింగ్ విభాగంలో ఈఏపిసిఈటి-2025 కు హాజరైన వి చైతన్య, పి. బలరాం, జి బాలు, పి మనోజ్ కుమార్, కె భరత్ కుమార్, ఏ మనోజ్ కుమార్, బి నరహరి,ఎన్ వెంకటేశ్వర్లు, టి మదన్, పి తేజ రఘు వర్ధన్, బి చైతన్య కుమారి అలాగే బీపీసీ విభాగంలో అగ్రికల్చర్ మరియు ఫార్మసీ కోర్సుల కొరకు ఈఏపీసిఈటి-2025 రాసిన ఎస్.కె. హుస్సేన్, ఎస్ మౌనిక, పి ప్రణతి, జి సిరి, సిహెచ్ కావేరి, కే అంజలి, కే మనీషా, పివి దీపికా, ఎల్ గుణశ్రీ విద్యార్థులు అందరూ మెరుగైన ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి తెలియజేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సన్మాన సభలో కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది హాజరై విద్యార్థులు అందరినీ అభినందించారు.

### కందుకూరు శ్రీ వివేక జూనియర్ కళాశాల

# గుర్తింపు రద్దు చేయాలి- ఏఐఎస్ఎఫ్

### కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి - ఏఐఎస్ఎఫ్ డిమాండ్



(సబ్ ఎడిటర్ డి శ్రీనివాసులు కందుకూరు) : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కందుకూరు స్థానిక కొటారెడ్డి భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని కందుకూరు పట్టణంలో గల గాయత్రి జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ పేపర్ పరీక్షల కోసం అదే పట్టణంలోని వివేక జూనియర్ కళాశాలలో సెంటర్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వివేక విద్యాసంస్థలకు సంబంధించిన యాజమాన్యం వారు గాయత్రీ కళాశాలలో మెరిట్ గా చదువుతున్న కొంతమంది విద్యార్థుల పేర్లను సేకరించి వారు రాసినటువంటి ఇంగ్లీష్ పేపర్లను ట్యాంపరింగ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు . రిజల్ట్ అనంతరం విద్యార్థి, వారి తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం వారు ఇంటర్ బోర్డు అధికారులను ఆశ్రయించడం జరిగింది. దీనిపై ఇంటర్ బోర్డ్ అధికారులు శ్రీ వివేక కళాశాలపై నిజనిర్ధారణ కమిటీ వేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. కానీ ఈ నిజనిర్ధారణ కమిటీ వారు రావడం రిపోర్టు ఇవ్వడము జరిగినప్పటికీ ఇప్పటివరకు శ్రీ వివేక కళాశాల యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి కళాశాలలపై చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ పూర్తిగా గాడి తప్పుతుందని వీరిని చూసి మరి కొంతమంది ఇలాగే చేయడానికి సిద్ధమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ గాడి తప్పితే ఈ దేశానికి అత్యంత ప్రమాదకరంగా మారుతుందని, ఇలాంటి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఆ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని లేని పక్షంలో పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో
## విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డులు

,ఉలవపాడు జూన్ 9 : సోమవారం రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను 10వ తరగతి ఉత్తమ ఫలితాల విద్యార్థులకు ప్రకటించిన షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డులను ఉలవపాడు సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 10వ తరగతి విద్యార్థులు సాధించారు. ఉలవపాడు మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన సిహెచ్ రామిరెడ్డి, ఉలవపాడు మండలం భీమవరంనికి చెందిన కే భవ్య శ్రీ ప్రతిభ అవార్డులకు ఎంపిక అయ్యారు. సోమవారం నెల్లూరు కస్తూరిబా కళాక్షేత్రం నందు జరుగు షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డుల కార్యక్రమంలో అవార్డు పొందిన విద్యార్థులకు రూ.20,000/రూపాయల నగదు బహుమతితో పాటు మెడల్, అప్రిసియేషన్ సర్టిఫికేట్ అందుకోబోతున్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ వర్గీస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లపై అసత్య ఆరోపణలు తగవు

### కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి



ఏటూరు నాగారం (ప్రభాత సూర్యుడు): అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిచం ఇందిరమ్మ ఇళు లిస్ట్ మరోసారి చేసి మాట్లాడాలని బి ర్ స్ నేతలకు సూచించిన కళ్యాణి గారు బి ర్ స్ నాయకులు కావాలని సీతక్క ను బంధనం చేసే ప్రయత్నం అధికారులను విచారణ చేపట్టి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన వారిని గ్రామ సభ పెట్టి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. గత బి ఆర్ యస్ గవర్నమెంట్ లాగా గ్రామ సభ పెట్టకుండా ఇళ్లను ఎంపిక చేయలేదని అన్నారు. అంతగానీ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడటం మానుకోవాలని హెచ్చరించారు

### ప్రజల ఆరోగ్యం పరమావధిగా

# సీజన్ వ్యాధులను అరికట్టాలి

### ఏటూరు నాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు.రఘు



ఏటూరు నాగారం (ప్రభాత సూర్యుడు): ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘు అత్యవసర సమావేశం జరిగింది. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై గురించి చర్చించి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని అవసరం అనుకుంటే అధికారుల దృష్టికి మంత్రి గారి దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. వర్షకాలం సీజన్ స్టార్ట్ కావడంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధుల ప్రారంభం కానున్నాయి కాబట్టి నాయకులు కార్యకర్తలు అందుబాటులో ఉండి అధికారులతో సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. మండలంలో జరిగిన పాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ రోడ్ రవాణా సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ విషవలయంలో జీవకోటి



ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యు.ఎన్.ఇ.పి.) నేతృత్వంలో 1973 నుండి ప్రతిఏడాది జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించ బడుతోంది. 2025 సంవ త్సర ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఇతివృతం (థీమ్) ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి (బీట్ప్లాస్టిక్ పొల్యూషన్). 2025లో జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంపై దృష్టి పెట్టింది. ఏడాదికోసారి 150కి పైగా దేశాలు ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో పాల్గొంటు న్నాయి. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని కొరియా రిపబ్లిక్ నిర్వహిస్తున్నది.ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి ఇతివఅతం (థీమ్) ఎంచుకోవడానికి గల కారణము వాతావరణ మార్పు, ప్రకృతి, జీవవైవిధ్య నష్టం, కాలుష్యం, వ్యర్థాలు అనే భూగ్రహ సంక్షోభాలను ప్లాస్టిక్ కాలుష్యం తీవ్రతరము చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా, ప్రతి సంవత్సరం పదకొండు మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉపరితల నీటి వ్యవస్థల లోనికి వచ్చిచేరుతున్నాయని అని అంచనా వేయబడింది. నీటి ప్రవాహాల ద్వారా, ఇతర కార్యక్రమాల ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలు పంటపొల్లాలో వచ్చిచేరి అవి క్రమేపి మైక్రోప్లాస్టిక్స్ రూపంలోకి మారి పంటపొలాలను నిస్సత్తువగా చేయటము కాక వర్షపునీరు భూమిలోపలికి ప్రవేశించకుండా అడ్డుకోవటం వలన భూగర్భ జలాలు రీఛార్జ్ కావటం లేదు. ఈ విధంగా ప్లాస్టిక్ కాలుష్యంవలన సంవత్సరానికయ్యే సామాజిక, పర్యావరణకాలుష్య వ్యయం యుఎస్ డాలర్ 300 బిలియన్ల నుండి 600 బిలియన్ల మధ్య ఉంటుంది. గతసంవత్సరం ప్రపంచం 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేసిందని అంచనా. ప్రపంచం ఏటా 430 మిలియన్ టన్నులకు పైగా ప్లాస్టిక్ను ఉత్పత్తి చేస్తుంది. వీటిలో మూడింట రెండు వంతుల ప్లాస్టిక్ స్వల్ప కాలానికి పనికి వచ్చే సింగల్ యూజ్ ప్లాస్టిక్ (ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్). ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ ఉత్పత్తులు ప్రజల దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారాయి. వీటివలన ఎక్కువ మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలు ఏర్పడు తాయి. పర్యావరణంలోకి విడుద లైన ప్లాస్టిక్ వ్యర్థాలు ఆహార గొలుసు ద్వారా మొక్కల్లోకి, చేపల్లోకి, జంతువుల్లోకి, మనుషుల్లోకి ప్రవేశిస్తాయి. ఒక అధ్యయనంలో చిన్న ప్లాస్టిక్ కణాలు ఫైటోప్లాంక్టన్ అని పిలువబడే సూక్ష్మ సముద్ర ఆల్గే పెరుగుదలను నెమ్మదిస్తాయని తేలింది. ఇది అనేక జల ఆహార చక్రాలకు(అక్వాటిక్ ఫుడ్ వెబ్) ఆధారం.అలాగే చేపలు, ఇతర సముద్ర నీటిలోని జీవులు తరచూ పొరపాటుగా ప్లాస్టిక్ పదార్థాలను తిని చనిపోతాయి.ఈ విధంగా సముద్రంలోని జీవులు అంతరించిపోయే ప్రమాదం ఉన్నది.ప్లాస్టిక్ తరచుగా చిన్న ముక్కలుగా విచ్ఛిన్నమవుతుంది. దీన్ని మైక్రోప్లాస్టిక్స్(సుమారు ఐదు మిల్లీమీటర్ల కంటే తక్కువ పరిమాణం) నానోప్లాస్టిక్స్ అని పిలుస్తారు. ఇవి మానవ శరీరంలో పేరుకుపోతాయి. కాలేయము, వృషణాల్లో, తల్లి పాలల్లో కూడా మైక్రోప్లాస్టిక్లు కనుగొనబడ్డాయి. సగటున ఒక లీటరు బాటిల్ వాటర్లో 2,40,000 మైక్రోప్లాస్టిక్లు ఉంటాయని ఒక అధ్యయనం ద్వారా తెలియ వచ్చింది. ప్లాస్టిక్ పదార్థాల తయారీకి వాడపడే ముడి పదార్థాలు గ్లోబల్ వార్మింగ్కు కారణమయ్యే పెట్రోలియం ఉత్పన్నాలు. ప్లాస్టిక్తయారీకి అవసరమయ్యే ముడి పదార్థాల సంగ్రహణ నుండి ప్లాస్టిక్ను పారవేసే వరకు దాని జీవిత చక్రం అంతనూ వాతావరణ మార్పులకు దోహదం చేస్తుంది. 2020లో భూగ్రహం వేడెక్కడానికి కారణమైన గ్రీన్హౌస్ వాయువుల ఉద్గారాల్లో మూడు శాతానికి పైగా ప్లాస్టిక్ నుండి వెలువడినవే. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్మెంట్ అధ్యయనం ప్రకారం, కేవలం తొమ్మిది శాతం ప్లాస్టిక్లు మాత్రమే వాస్తవానికి రీసైకిల్ చేయబడుతున్నాయి. 2000-19 మధ్య ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తి రెట్టింపైంది. 2060 నాటికి ప్లాస్టిక్ వ్యర్థాలు సంవత్సరానికి దాదాపు మూడురెట్లు పెరిగి ఒక బిలియన్ టన్నులకు చేరుకుం టాయని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్మెంట్ అంచనా వేసింది. ప్రస్తుత ధోరణులు ఇలాగే కొనసాగితే, ఇది ప్లాస్టిక్ కాలుష్యం పెరుగుదలకు దారితీస్తుంది. కొత్తగా ఉత్పత్తి అయ్యే ప్లాస్టిక్ వ్యర్థాల్లో దాదాపు సగం భూమిలో పారవేయ బడతాయి, దహనం చేయబడతాయి లేదా పర్యావరణంలోకి విడుదల కాబడుతాయి. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులపై మనము ఆధారపడటాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ ఉత్పత్తులను ఎక్కువ కాలం ఉపయోగిం చుకునేలా, తక్కువ ప్రమాదకర మైనవిగా, తిరిగి ఉపయోగించు కునేలా, చివరికి రీసైకిల్ చేసేలా రూపకల్పన చేయడం చేయాలి.అలాగే సమస్యాత్మ కమైన, అనవసరమైన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్ వినియోగం, రీసైకిల్ చేయడం, పున్ణస్థాపన, వైవిధ్యపరచడం, వృత్తాకార ఆర్థిక వ్యవస్థను అవలంభించటం ద్వారాప్రపంచం ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించగలము. పున:దిశానిర్దేశం, వైవిధ్యం అంటే మార్కెట్ను స్థిరమైన (సస్టైనబుల్ )ప్రత్యామ్నాయాల వైపు మళ్లించడం, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ(సర్కులర్ ఎకానమీ) అనేది ఉత్పత్తి, వినియోగం నమూనా. దీనిలో వీలైనంత కాలం తయారు అయిన వస్తువులను,ఉత్పత్తులను పంచుకోవడం, లీజుకు ఇవ్వడం, తిరిగి ఉపయోగిం చడం,మరమ్మతు చేయడం, పునరుద్ధరించడం, రీసైక్లింగ్ చేయడం వంటివి ఉంటాయి. తద్వారా వస్తువుల, ఉత్పత్తుల జీవిత చక్రం పొడిగించ బడుతుంది. ఈ విధంగా సర్కులర్ ఎకానమీ ప్లాస్టిక్ వ్యర్థాలను, ఇతర రకాల వ్యర్థాలను కనిష్ట స్థాయికి తగ్గిస్తుంది. పెట్రోలు ఉత్పన్నాలతో తయారు చేసిన ప్లాస్టిక్ బదులుగా పర్యావరణ అనుకూల బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వినియోగాన్ని పెంచాలి. మొక్కజొన్న, చెరకు, సెల్యులోజ్, స్టార్చ్, ఇతర మొక్కల నుండి బ్యాక్టీరియావంటి సూక్ష్మజీవుల నుండి బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ను తయారు చేస్తారు. పర్యావరణానికి, భూగ్రహానికి, ప్రజల ఆరోగ్యానికి హాని చేస్తున్న పాస్టిక్ ఉత్పన్నాలను ప్రభుత్వాలు నిషేధించాలి. అదే విధంగా ప్రజలు స్వచ్ఛందంగా ప్లాస్టిక్, వాటి ఉత్పనాలను వినియోగించకూడదు, తగ్గిస్తూ ఉండాలి. ప్లాస్టిక్ స్థానంలో ప్రత్యామ్నాయాలను వాడుకోవాలి. అప్పుడే భూగ్రహాన్ని పర్యావరణాన్ని ప్లాస్టిక్ కాలుష్యము నుంచి రక్షించుకోగలము.

# బస్సుల కొరత.. భక్తుల అవస్థ



### యాదగిరిగుట్టలో భక్తుల రద్దీకి అనుగుణంగా కనిపించని బస్సులు
### గంటల పాటు నిరీక్షించిన భక్తులు
### క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల వద్ద కూడా సరైన ఏర్పాట్లు లేక ఇబ్బందులు

యాదగిరిగుట్ట: వేసవి సెలవులు ముగుస్తుండటంతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు అధికంగా వస్తున్నారు. రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో గంటల తరబడి భక్తుల కొండ పైన, కొండ కింద బస్టాండ్లలో నిరీక్షించాల్సి వస్తోంది. ఆదివారం భక్తులు ఎక్కువగా రావడంతో చాలామంది కొండ కింద వాహనాలు పార్కింగ్ చేసి ఆర్టీసీ బస్సుల్లో కొండపైకి వెళ్లాల్సి వచ్చింది. సరిపడా బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కేవలం తొమ్మిది బస్సులే..

యాదగిరిగుట్ట పైకి, కొండ కిందకు ఆదివారం 9 బస్సులను మాత్రమే అధికారులు నడిపించారు. ఒక్కో బస్సులో 60 మంది ప్రయాణికులు ఎక్కాల్సి ఉండగా.. 100 మంది వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా మంది భక్తులు సీట్ల కోసం పోటీపడడంతో పాటు ఫుట్బోర్డుపై నిలబడి ప్రయాణం చేయాల్సి వచ్చింది. సరిపడా బస్సులు లేకపోవడంతో అధికారుల తీరుపై భక్తులు అసహనం వ్యక్తం చేశారు. చాలామంది భక్తులు మెట్ల మార్గంలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

చిన్న పిల్లలు, తల్లుల ఇబ్బందులు..

ధర్మ దర్శనం, వీఐపీ దర్శనం క్యూలైన్లలో చిన్న పిల్లలతో వచ్చిన కుటుంబాలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. క్యూలైన్లలో ఉక్కపోతతో పాటు క్యూకాంప్లెక్స్ నుంచి గోల్డ్ క్యూలైన్లోకి వచ్చే వరకు నీళ్ల లేకపోవడంతో చిన్నారులు తీవ్రంగా ఏడ్చారు. ఆలయాధికారులు రూ.150 క్యూలైన్, గోల్డ్ క్యూలైన్లోని భక్తులకు మాత్రమే తాగునీటిని సరఫరా చేశారు. పలువురు భక్తులు తమ పిల్లలతో నేరుగా తూర్పు రాజగోపురం ముందు ఉన్న మెయిన్ గేట్ ద్వారా ఆలయంలోకి వెళ్లేందుకు గాను ఎస్పీఎఫ్, హోంగార్డు సిబ్బందిని వేడుకున్నా తాళాలు తీయలేదు. ఆలయ అధికారులు వచ్చి జోక్యం చేసుకోవడంతో తాళాలు తీసి పంపించారు. చిన్నారులతో వచ్చిన పలువురు భక్తులు తూర్పు రాజగోపురం ముందు నుంచి, వైకుంఠద్వారం వద్ద స్వామిని మొక్కి దర్శనం చేసుకోకుండానే వెనక్కి వెళ్లిపోయారు.

ప్రసాద విక్రయశాలలోనూ అవస్థలే..

ప్రసాదం కౌంటర్ శివాలయం ముందు ఉండటంతో అక్కడికి మెట్లు దిగి వెళ్లి, టిక్కెట్ కొనుగోలు చేసి తిరిగి ప్రసాద విక్రయశాలలో గంటల తరబడి ప్రసాదం కోసం వేచి చూడాల్సి వచ్చిందని భక్తులు తెలిపారు. ప్రసాద విక్రయశాల పక్కకే కౌంటర్ పెట్టి ఉంటే బాగుండేదని పలువురు భక్తులు పేర్కొన్నారు. గంటల తరబడి దర్శనం క్యూలైన్లలో నిల్చోని, ప్రసాదం కోసం కూడా వేచి ఉన్నామని మహిళా భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

బస్సులు సరిగ్గా లేవు

యాదగిరీశుడిని దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులతో వచ్చాను. కొండ కింద నుంచి ఆర్టీసీ బస్సులో కొండపైకి వచ్చాం. సుమారు నాలుగు గంటలు ధర్మ దర్శనం క్యూలైన్లో నిల్చోని స్వామిని దర్శించుకున్నాం. మధ్యాహ్నం 12గంటల తర్వాత కొండ పైన బస్టాండ్ వద్దకు వచ్చేసరికి బస్సులు లేవు. ఒకేసారి 4 బస్సులు వచ్చినప్పటికి భక్తులంతా గుంపులుగా వెళ్లి పోటీపడుతూ ఎక్కారు. సుమారు 45 నిమిషాల పాటు మరో బస్సు కోసం వేచి చూడాల్సి వచ్చింది. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించాలి.

ప్రసాదం కోసం వేచి చూశాం

కుటుంబ సభ్యులతో కలిసి రూ.150 టిక్కెట్ కొనుగోలు చేసి స్వామిని దర్శించుకున్నాం. అనంతరం లడ్డూ, పులిహోర ప్రసాదం కొనుగోలు కోసం వెళ్తే భారీ లైన్ ఉంది. వృద్ధులు, దివ్యాంగులకు ప్రసాదం సెక్షన్ వద్ద సరైన ఏర్పాట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డాం. అధికారులు ప్రసాద విక్రయశాల వద్ద దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది.

# ఓటర్ల జాబితాపై కీలక నిర్ణయం




న్యూఢిల్లీ : ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన మరియు మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఇఆర్ఒలు) మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు (బిఎల్ఒలు) క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటువంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్ (విఐఎస్)లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త డిజైన్‌లను రూపొందించాలని కూడా నిర్ణయించినట్లు తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని, దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్థవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది.


# తాత్కాలిక అధ్యక్ష పదవికి హాన్ డక్‌సూ రాజీనామా



సియోల్ : దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్ష పదవికి రాజీనామా చేయనున్నట్లు హాన్ డక్‌సూ గురువారం ప్రకటించారు. వచ్చే నెల జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో ఆయన పోటీ చేయనున్నట్లు తెలిపారు. దేశం కోసం గొప్ప బాధ్యతను స్వీకరించేందుకు తాను రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు హాన్ టెలివిజన్ ప్రసంగంలో పేర్కొన్నారు.డిసెంబర్‌లో మార్షల్ లా విధించడంతో మాజీ అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్‌ను అభిశంసనను ఎదుర్కొన్నారు. దేశంలో నెంబర్ 2 పదవి అయిన ప్రధానిగా ఉన్న హాన్ తాత్కాలిక అధ్యక్షులుగా నియమితులయ్యారు. హాన్ శుక్రవారం నుండి తన అధ్యక్ష ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని స్థానిక మీడియా తెలిపింది. ప్రతిపక్ష లిబరల్ డెమోక్రటిక్ పార్టీ నేత లీ జే-మ్యుంగ్ అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# సొంత ప్రజల్ని అనుమతించని పాకిస్తాన్..

## అట్టారీ-వాఘా వద్ద ఉద్రిక్తత..




**న్యూఢిల్లీ,:** పాకిస్తాన్ మరింత దిగువ స్థాయికి చేరుకుంటోంది. సొంత దేశ పౌరుల్ని కూడా సరిహద్దు దాటి రానివ్వడం లేదు. ఇండియా నుంచి స్వదేశమైన పాకిస్తాన్ వెళ్తున్న పౌరుల్ని రానీవ్వడం లేదు. దీంతో అట్టారీ-వాఘా సరిహద్దు వద్ద దౌత్యపరమైన ప్రతిష్టంభన నెలకొంది. ఈ రోజు ఉదయం 8 గంటల నుంచి పాకిస్తాన్ తన రిసీవింగ్ కౌంటర్లను మూసేసిందని భారత ఇమ్మిగ్రేషన్ అధికారులు ధ్రువీకరించారు. దీని ఫలితంగా చాలా మంది పాకిస్తాన్ జాతీయులు సరిహద్దుల్లో చిక్కుకుపోయారు. వృద్ధులు, మహిళలు, పిల్లలతో సహా పాకిస్తాన్ పౌరులు ఇప్పుడు ఆశ్రయం, ఆహారం లేకుండా చిక్కుకున్నారు. పాకిస్తాన్ వైపు నుంచి అకస్మాత్తుగా ఇలా చేయడంపై సొంతదేశ ప్రజలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాకిస్తాన్ తీరుపై అట్టారి పోస్ట్ వద్ద భద్రతను పెంచారు. మరోవైపు, పాకిస్తాన్ వైఖరికి విరుద్ధంగా, భారత ప్రభుత్వం తదుపరి నోటీసులు వచ్చే వరకు పాకిస్తాన్ పౌరులు అట్టారి-వాఘా సరిహద్దు ద్వారా తిరిగి వెళ్లడానికి అనునమతించింది. గతంలో, హెూంమంత్రిత్వ శాఖ ఏప్రిల్ 30లోగా భారత్‌లో ఉంటున్న పాకిస్తాన్ జాతీయులు తిరిగి వెళ్లాలని ఆదేశించింది. ఇప్పుడు ఈ ఆదేశాలను సవరించింది. కేంద్రం ఈ ఆదేశాలు జారీ చేసిన వారం రోజుల్లో దాదాపుగా 800 మంది పాకిస్తానీ జాతీయులు, 55 మంది దౌత్యవేత్తలు, వారి సహాయక సిబ్బంది పాకిస్తాన్ తిరిగి వెళ్లారు. దాదాపుగా 1500 మంది భారతీయులు పాకిస్తాన్ నుంచి తిరిగి వచ్చారు.

# రూఅఫ్జాపై రామ్‌దేవ్ వీడియో కోర్టు ధిక్కరణే




న్యూఢిల్లీ : రూఅఫ్జాపై రామ్‌దేవ్ కొత్త వీడియో విడుదల చేయడంపై ఢిల్లీ హైకోర్టు గురువారం తీవ్రంగా స్పందించింది. అవమానకరమైన వ్యాఖ్యలతో రూఅఫ్జాపై రామ్‌దేవ్ మరో కొత్త వీడియోను రూపొందించడం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించడమేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. రామ్‌దేవ్ ప్రవర్తన ఆయన ఎవరి నియంత్రణలోనూ లేరని, తన సొంత ప్రపంచంలో నివసిస్తున్నారని ధృవీకరిస్తుందని జస్టిస్ అమిత్ బన్సాల్ పేర్కొన్నారు. ఆయన ఆలోచనలను తనలోనే ఉంచాలని, వాటిని వ్యక్తపరచవలసిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. హమ్‌దార్ద్ సంస్థకి చెందిన రూఅఫ్జాపై రామ్‌దేవ్ ఇకపై ఎటువంటి బహిరంగ వ్యాఖ్యలు, ప్రకటనలు లేదా వీడియోలను పోస్ట్ చేయకూడదంటూ గతంలో కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వుల దృష్ట్యా ఆయన అఫిడవిట్, వీడియో ప్రాథమికంగా కోర్టు ధిక్కారణ కిందకే వస్తాయని బన్సాల్ మండిపడ్డారు. విచారణకు హాజరుకావాల్సిందిగా రామ్‌దేవ్‌కు నోటీసులు జారీ చేశారు.

కేసు వివరాలు : ఈ నెల ప్రారంభంలో పతంజలికి చెందిన గులాబ్ షర్బత్‌ను ప్రచారం చేస్తూ.. రూఅఫ్జా నుండి వచ్చే ఆదాయాన్ని మదర్సాలు, మసీదుల నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు వినియోగిస్తున్నారని రామ్‌దేవ్ ఆరోపించారు. షర్బత్ జీహాద్ అంటూ రూఅఫ్జాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఈ వ్యాఖ్యలపై విచారణ చేపట్టాల్సిందిగా హమ్‌దార్ద్ కోర్టును ఆశ్రయించింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు సమర్థించలేనివని, దిగ్భ్రాంతికి గురిచేశాయని ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కోర్టు వ్యాఖ్యానించింది. ప్రకటనలు, సోషల్‌మీడియా పోస్టులతో సహా ఆన్‌లైన్ కంటెంట్‌ను వెంటనే తొలగిస్తామని రామ్‌దేవ్ తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈహామీని ధృవీకరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది.

# కావసాకీ వారి కీలుగుర్రం

**నడిచే, ఎగిరే, దూకే 4 కాళ్ల రోబో వాహనం**

**మనిషి ఆలోచన, యంత్ర మేధల సమన్వయం..**

**కావసాకీ కంపెనీ సృష్టించిన ‘కోర్లియో’**

**2050 నాటికి ఆవిష్కృతమయ్యే అవకాశం**



1949లో విడుదలైన శోభనాచల పిక్చర్స్ వారి ‘కీలుగుర్రం’ఆకాశంలో ఎగురుతుంది! మూడు సముద్రాలు దాటి రాకుమారి ఉన్న దీవికి చేరుకుంటుంది! రాజ్యాన్ని కాపలా కాస్తుంది. విక్రమసేనుణ్ని అంగరాజ్య సేనాధిపతిని చేస్తుంది. 76 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు అలాంటి కీలుగుర్రమే సోషల్ మీడియాలో స్వారీ చేస్తోంది! కొండలపైకి ఎక్కుతోంది. వాగుల్ని వంకల్ని దాటుతోంది. లోయల పైనుంచి గెంతుతోంది. చిరుతపులిలా ఒళ్లు సాగతీసుకుంటూ గాల్లోకి లేస్తోంది. అరణ్యాలలో పరుగులు పెడుతోంది. ఇవన్నీ కూడా పైన ఒక మనిషిని మోస్తూనే చేస్తోంది. ఈ కీలుగుర్రాన్ని ‘సృష్టించింది’‘కావసాకీ’వారు. గుర్రం పేరు ‘కోర్లియో’.

## కంప్యూటర్ జనరేటెడ్ కాన్సెప్ట్

‘కోర్లియో’అనే ఈ కీలుగుర్రం. నిజానికింకా జీవం పోసుకోనే లేదు. ఇదొక కంప్యూటర్ జనరేటెడ్ కాన్సెప్ట్. రోబో కీలు గుర్రాన్ని సృష్టిస్తే అదెలా పని చేస్తుంది? ఎన్ని విధాలుగా మానవ జీవితాన్ని సౌకర్యవంతం చేస్తుంది? అని ఊహిస్తూ కావసాకీ విడుదల చేసిన వీడియోనే ఇప్పుడు వైరల్ అవుతోంది. జపాన్‌లోని ఒసాకాలో ప్రస్తుతం జరుగుతున్న ‘కాన్సాయ్ ఎక్స్‌పో 2025’లో కావసాకీ ఈ ‘కోర్లియో’కీలుగుర్రం కాన్సెప్ట్‌ను ప్రదర్శించింది. కోర్లియో కాన్ఫిగరేషన్‌లలో ప్రధానమైనది దృఢమైన నాలుగు రోబో కాళ్లు. అవి స్థిరంగా ఉండి, పరుగెత్తటానికి, దుమకటానికిబీ ముందుకు, వెనక్కు కదలటానికి అనువైన సాంకేతిక నైపుణ్యాన్ని కలిగి ఉంటాయి.

## విప్లవాత్మకమైన చలనశీలత!

రోబోలు ముందు వెనుకలకు కదలటం, వివిధ రంగాలలో సేవలు అందించటం, సైన్యంలో వ్యూహాలకు అనుగుణంగా టాస్క్ లను చక్కబెట్టటం వంటివి మామూలే. కానీ ‘కోర్లియో’ప్రత్యేకమైనది. సాఫీగా లేని మార్గాలలో అది సొంత తెలివితో ప్రయాణిస్తుంది. అనువు కాని చోట కూడా ముందుకు సాగుతుంది. రోబోల సృష్టిలో మునుపెన్నడూ లేని విప్లవాత్మకమైన చలనశీలత ఇది. వాహనాలు వెళ్లలేని మార్గాలలో సైతం కోర్లి యో మనిషిని సురక్షితంగా మోసుకెళు తుంది.

## ‘కోర్లియో’ఫార్ములా వెనుక

రోబో అనేది రెండు ప్రధాన భాగాలతో కూడిన సంక్లిష్టమైన యంత్రం. ఒకటి శరీరం, ఇంకొటి సమాచార ప్రాసెసింగ్ యూనిట్. వీటిని పని చేయించటానికి యాక్యుయేటర్లు (శక్తిని భౌతిక చలనంగా మార్చే పరికరాలు), సెన్సర్‌లు ఉంటాయి. అయితే చక్రాల వాహనాలతో పోల్చినప్పుడు కాళ్ల రోబోలు తమను తాము నిరంతరం సమతుల్యం చేసుకుని, తమ బరువును తామే భరించాల్సి ఉంటుంది. తమ పైన కూర్చున్నవారికి కుషనింగ్ అందించే స్థాయి సస్పెన్షన్‌ను కూడా అందించవలసి ఉంటుంది. కోర్లియోకైతే మరింత శక్తిశీలమైన, బలమైన యాక్యులేటర్‌లు అవసరం అవుతాయి. వాటిని వృద్ధి చేస్తే.. కొండలెక్కే, జలాలపై నుంచి ఎగిరి దుమికే కీలు గుర్రాన్ని తయారు చేయవచ్చునని కావసాకీ ఆలోచన.

## కోర్లియోపై ప్రస్తుత అంచనాలు - ప్రత్యేకతలు

- 2050 నాటికి ఆవిష్కరణ, పూర్తిగా కాలుష్యరహితం
- ఇంటెలిజెంట్ డిజైన్
- యంత్రంలా కంటే మనిషిలానే ఎక్కువగా పనిచేస్తుంది
- హైడ్రోజన్ పవర్‌తో నడుస్తుంది
- ప్రతి కాలిలోనూ హైడ్రోజన్ ఇంజిన్
- కొండలు, గుట్టల్లో అనువైన ప్రయాణం
- చిరుతపులిని పోలిన ఫ్లెక్సిబిలిటీ.. 4 పాదాలకు రబ్బరు డెక్కలు
- బాడీ కదలికలే హ్యాండిల్‌బార్స్
- రాత్రి వేళల్లో కదలికలకు గైడింగ్ మార్కర్స్
- మనిషి ఆలోచన/ప్రవృత్తి, యంత్ర మేధల సమన్వయం

## అనుకున్నంత తేలికేనా?

కోర్లియో అనేది ఇప్పటికైతే ఒక భావన. అదింకా ఉనికిలో లేదు. ఒక ఉత్పత్తిగా, ఆఫ్-రోడ్ ఉపయోగం కోసం నాలుగు పెద్ద టైర్లు కలిగిన క్వాడ్ బైక్‌కు ఒక సమర్థవంతమైన వెర్షన్‌గా దీనిని భావించవచ్చు. ఇది మారుమూల ప్రాంతాలలో రవాణా, పర్యాటక వ్యాపారాలు, ఆర్థికంగా స్థోమత ఉన్నవారికి ఒక స్వారీ అభిరుచిగా, క్రీడలకు కూడా కొత్త అవకాశాల తలుపులు తెరుస్తుంది. అంతేకాదు, దివ్యాంగులకు సహాయక పరికరాల అభివృద్ధికి ఈ సాంకేతిక రోబో పరిజ్ఞానం తోడ్పడే అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ జరిగితే తప్పకుండా ఒక అద్భుతమే. అయితే ఈ పనులన్నీ చేయగల కీలుగుర్రం... కీలుగుర్రం ఆకారంలోనే నాలుగు కాళ్లతో మాత్రమే ఉండాలనేముంది అని ‘కాన్సాయ్ ఎక్స్‌పో 2025’కి వచ్చిన రోబోటిక్ నిపుణులు కొందరు సరదాగా వ్యాఖ్యానించటం విశేషం. ఇక అసలైన సవాలు ఏమిటంటే.. అడవిలో నడవడానికి, సమర్థవంతమైన లోకోమోషన్ అల్గారిథమ్‌లను అమలు చేయడానికి, వాహనానికి అవసరమైన భద్రతా చలన శీలతను కోర్లియోకు కలిగించటానికి ఇంకా ఎంత సమయం పడుతుందో కచ్చితంగా తెలియకపోవటం.

# సాగర్‌కు ఓనర్ తెలంగాణే

**ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్‌జైన్ స్పష్టీకరణ**

**వాలంతరిలో ఆయనతో ఈఎన్సీ నేతృత్వంలో అధికారుల భేటీ**



హైదరాబాద్: జాతీయ ఆనకట్టల భద్రత చట్టం-2021 ప్రకారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) చైర్మన్ అనిల్‌జైన్ స్పష్టం చేశారు. ఎన్డీఎస్ఏకు సంబంధించిన ‘డ్యామ్ హెల్త్ అండ్ రిహాబిలిటేషన్ మానిటరింగ్ అప్లికేషన్’ వెబ్‌సైట్ (http://dharma.cwc.gov.in)లో డ్యాఋమ్ ఓనర్‌గా ఎవరి పేరుతో ఉంటే.. వారే ఓనర్‌గా ఉంటారని తెలిపారు. దీని ప్రకారం సాగర్ ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని తేల్చి చెప్పారు. ఏపీ పర్యుటన ముగించుకొని తెలంగాణ పర్యటనకు వచ్చిన అనిల్‌జైన్‌తో బుధవారం ఈఎన్సీ జి.అనిల్‌కుమార్ నేతృత్వంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారుల బృందం వాలంతరిలో సమావేశమైంది. రాష్ట్రంలో జాతీయ ఆనకట్టల భద్రత చట్టం అమలు తీరును అనిల్‌జైన్ అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి డ్యామ్‌కు సంబంధించిన డ్యామ్ బ్రేక్ అనాలసిస్ తయారు చేస్తున్నామని ఈఎన్సీ అనిల్‌కుమార్ తెలియజేశారు. వర్షాలకు ముందు, తర్వాత డ్యామ్‌లకు తనిఖీలు నిర్వహించి నివేదికులు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ప్రతి డ్యాఋమ్, బరాజ్‌కు సంబంధించిన ప్రత్యేక నిర్వహణ, పర్యవేక్షణ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) నియమావళి (మాన్యువల్)ని సిద్ధం చేయాలని ఈ సందర్భంగా అనిల్‌జైన్ సూచించారు. నాగార్జునుసాగర్ డ్యామ్‌కు మరమ్మతులు చేయకపోతే డ్యాఋమ్ భద్రత ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ విభజన తర్వాత నాగార్జునుసాగర్ నిర్వహణ తెలంగాణకు, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీకి వెళ్లిందని అనిల్‌కుమార్ జైన్‌కు వివరించారు. 2023 నవంబర్‌లో ఏపీ ప్రభుత్వం పోలీసు బలగాలతో బలవంతంగా నాగార్జునుసాగర్ కుడివైపు భాగాన్ని తన అధీనంలోకి తీసుకుందని తెలిపారు. దీంతో డ్యామ్‌కు మరమ్మతుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయియున్నారు. చట్ట ప్రకారం సాగర్ డ్యామ్ ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని ఎన్డీఎస్ఏ చైర్మన్ బదులిచ్చారు.

## కాళేశ్వరం బరాజ్‌లపై దిశానిర్దేశం చేయాలి

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుయిదిళ్ల బరాజ్‌ల తాత్కాలిక, శాశ్వత పునురుద్ధరణ చర్యలకు ఎన్డీఎస్ఏ తుది నివేదికలో ఎలాంటి సిఫారసులు చేయలేదని ఈఎన్సీ అనిల్‌కుమార్ అన్నారు. ఈ అంశంపై చర్చించడానికి ఢిల్లీకి వస్తే నిపుణుల కమిటీని పిలిపించి తగిన సిఫారసులు చేయిస్తామని అనిల్‌జైన్ బదులిచ్చారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఎన్సీ (ఓఅండ్ఎం) టి.శ్రీనివాస్, రామగుండం సీఈ సుధాకర్‌రెడ్డి, కొత్తగూడెం సీఈ ఎ.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాదంలో శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని, దిగువన ప్రమాదకర స్థాయిలో ప్లంజ్ పూల్ విస్తరించిందుని, వర్షాలు ప్రారంభానికి ముందే మరమ్మతులు నిర్వహించాలని ఈఎన్సీ అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. తక్షణమే చర్యలు తీసుకుంటున్నామని అనిల్‌జైన్ బదులిచ్చారు. నాగార్జునసాగర్ స్పిల్‌వేకు శాశ్వత మరమ్మతుల కోసం టవర్ క్రేన్ ఏర్పాటు చేశామని అనిల్‌కుమార్ చెప్పారు. సాగర్ కట్టపై ఏపీ ఆక్రమణను తొలగించి, మరమ్మతులకు సహకరించాలని కోరారు.

# పదునైన వ్యూహంతో...



ప్రతీకారం దిశగా ఒక్కో అడుగే పడుతోంది. పహల్గాం సమీపంలో వారం రోజుల క్రితం 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదుల వేటకు రంగం సిద్ధమవుతోంది. దాడి ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా జరగాలో నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను త్రివిధ దళాధిపతులకు ఇస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం తీసుకున్న నిర్ణయం అసాధారణమైనది. దాంతోపాటు జాతీయ భద్రతా సలహా బోర్డు(ఎన్ఎస్ఏబీ)ను బుధవారం పునర్వ్యవస్థీకరించటం కూడా కీలక పరిణామం. ‘రా’ మాజీ చీఫ్ అలోక్ జోషి సారథ్యంలో ఏర్పాటైన ఈ బోర్డు జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌కు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తుందంటు న్నారు. పదునైన వ్యూహం, పక్కా ప్రణాళిక, మెరికల్లాంటి దళాలను కీలక ప్రాంతాల్లో మోహరించటం వగైరాలన్నీ ఇలాంటి సమయాల్లో అత్యంత అవసరం. ఇప్పటికే పహల్గాం మారణకాండను తక్కువ చేసి చూపటానికి పాకిస్తాన్ చేయాల్సిందంతా చేస్తోంది. దాదాపు 45 యేళ్లుగా దాని వ్యూహం ఇదే. ఒకపక్క ఎల్‌ఓసీలో వరసగా కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ, సరిహద్దుల్లో నిఘా రాడార్లు, యుద్ధ సామగ్రి తరలిస్తూ మరోపక్క అమెరికా తదితర దేశాలముందు తన అమాయ కత్వాన్ని చాటుకోవటానికి ప్రయత్నిస్తోంది. మారణకాండ గురించి ‘నమ్మదగ్గ సమాచారం’ ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పటం ఇప్పటి షెహబాజ్ సర్కార్‌కి మాత్రమే కాదు... కుట్రపూరితంగానో, ఎన్నికల మాటున సైన్యం ప్రాపకంతోనో అధికారాన్ని చేజిక్కించుకుంటూ వస్తున్న పాక్ అధినేతలందరికీ అలవాటైన విద్య. దీనికి ఎక్కడో అక్కడ అడ్డుకట్ట పడటం తప్పనిసరి. అందుకే ప్రభుత్వ తాజా నిర్ణయం అన్నివిధాలా ఆహ్వానించదగ్గది. మన సహనాన్ని చేతగానితనంగా, మన సుహృద్భావాన్ని అశక్తతగా భావించటం పాకిస్తాన్‌కు అలవాటైంది. మొన్న జరిగిన మారణకాండ అనంతరం దేశవ్యాప్తంగా ప్రజలందరూ ప్రతీకారేచ్ఛతో రగులుతున్నారు. కేవలం దాన్ని సంతృప్తిపరచటమే అంతిమ లక్ష్యం కారాదు. తాజా దాడిలో పాకిస్తాన్ సైన్యంలో పారా కమాండోగా పనిచేసిన హాషీం మూసా అనే ఉగ్రవాది పాల్గొనటాన్నిబట్టి చూస్తే ఐఎస్ఐ పాత్రవుందని అర్థమవుతోంది. ఇలాంటివి నివారించాలంటే సరిహద్దుల్లో పటిష్టమైన నిఘావుండాలి. దాంతోపాటు వేర్వేరు సమయాల్లో జరిగిన దాడుల స్వభావాన్ని అధ్యయనం చేయాలి. నిరుడు అక్టోబర్‌లో మధ్య కశ్మీర్‌లో ఏడుగురు కార్మికులను పొట్టనబెట్టుకున్నది మొదలు మొన్నటి పహల్గాం మారణకాండ వరకూ జరిగిన నాలుగు ఉదంతాల్లో కీలకపాత్ర పోషించింది మూసాయే అంటున్నారు.

అదే నిజమైతే మన నిఘా వ్యవస్థ సక్రమంగా లేదని భావించాలి. మొన్న విపక్షాలతో జరిగిన సమావేశంలో కూడా కేంద్ర ప్రభుత్వం నిఘా వైఫల్యం ఉన్నదని అంగీకరించింది. కనుక పాకిస్తాన్ ప్రాపకంతో చెలరేగుతున్న ఉగ్రవాదులను గురిచూసి కొట్టటానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్టే మన నిఘా వ్యవస్థను కూడా మరింత పటిష్టం చేయాలి. జవాబుదారీ తనాన్ని నిర్ధారించాలి. ఉగ్రవాదులు మన లోటుపాట్లేమున్నాయో చూసుకునే దాడులకు దిగుతారు. ఆ పని మన నిఘా వర్గాలు చేయగలిగితే ఉగ్రవాదుల్ని నిరోధించటంతోపాటు వారిని చాకచక్యంగా పట్టి బంధించటానికి కూడా వీలవుతుంది. అప్రమత్తత లోపించటంవల్ల నిరాయుధ పౌరుల ప్రాణాలు మాత్రమేకాదు... స్థానికుల జీవిక కూడా దెబ్బతింటుంది. తాజాగా ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో కశ్మీర్‌లోని 50కి పైగా పర్యాటక స్థలాలను మూసివేసినట్టు అధికారులు ప్రకటిస్తున్నారు. అంటే కొన్ని వేల కుటుంబాల ఉపాధి దెబ్బతింటుంది. మున్ముందు తెరిచినా అటువైపు వెళ్లేందుకు పర్యాటకులు జంకుతారు గనుక ఆ రంగం కోలుకోవటానికి చాలా సమయం పడుతుంది. అన్నిటికన్నా మన నేతలు మాటలూ, చేతలూ అదుపులో పెట్టుకోవటం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరం. రెండు పక్షాలు పరస్పరం తలపడుతున్నప్పుడు ఎవరి బలం ఎక్కువన్న దాన్నిబట్టి ఫలితం ఆధారపడి వుండదు. ఎవరు కలిసికట్టుగా ఉన్నారో, ఎవరు మెరుగైన వ్యూహం పన్ను తున్నారో, ఎవరి ఎత్తుగడలు సరైనవో వారినే విజయం వరిస్తుంది. జరిగిన భద్రతాలోపాలకు బాధ్యులెవరో నిర్ణయించాలని అనటం, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరటం వరకూ ఎవరికీ అభ్యంతరం ఉండదు. నిర్మాణాత్మకమైన విమర్శలూ ఆహ్వానించదగ్గవే. కానీ ప్రధాని చిత్రాన్ని ఒక పార్టీ తప్పుడుగా చిత్రిస్తే, మరొకరు దానికి జవాబుగా విపక్షనేత వెన్నుపోటుకు సిద్ధంగా వున్నట్టు మరో చిత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాంగ్రెస్ నేతల్ని పాకిస్తాన్ పొమ్మంటూ ఉచిత సలహా ఇచ్చారు. 26 మంది అమాయకుల ఉసురు తీసిన ఉగ్రవాదులను ఏరిపారేయటానికి ఏం చేయాలన్న అంశంలో మన భద్రతా వ్యవస్థ తలమునకలై వుంది. ఈ పరిస్థితుల్లో ఐక్యతను చాటి ఆదర్శంగా వుండాల్సిన నాయకులు దిగజారుడు పోస్టులతో అధ్వాన్నంగా ప్రవర్తిస్తున్నారు. ఇదంతా దేశభక్తి అనే భ్రమలో వీరు కాలక్షేపం చేస్తున్నారు. వీరిని చూసి అనుచరగణాలు మరింత రెచ్చిపోతున్నాయి. మతం పేరిట, ప్రాంతం పేరిట విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి. ఫలితంగా వేర్వేరు ప్రాంతాల్లోని కశ్మీరీ చిరువ్యాపారుల పైనా, విద్యార్థుల పైనా దాడులు జరుగుతున్నాయి. ఇదంతా మనపై మనమే యుద్ధం చేసుకోవటం. శత్రువుపై సమష్టిగా పోరాడాల్సిన సమయంలో బాధ్యత మరిచి అంతర్గత కలహాలకు దారితీసేలా ప్రవర్తించటం, పైస్థాయి నేతల ప్రాపకానికి వెంపర్లాడటం అత్యంత హీనం. పాపం. సక్రమంగా మాట్లాడటంరాని నేతలు కొన్నాళ్లయినా నోరుమూసుకోవటం ఉత్తమం.

No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com


## దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. తెలంగాణలో రేవంత్..



**హైదరాబాద్, :** రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్ళు సంకటం గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోదీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కల్లోకి రాని వారు.. కేంద్ర కుల గణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోదీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోదీ ఎందుకు ఎదురు చూశారు? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోదీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశారు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి వడేశాన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోదీ చెప్పాలి.. కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## తహవ్వుర్ వాయిస్, చేతిరాత శాంపిల్స్ సేకరణకు కోర్టు అనుమతి!



ఇంటర్నెట్‌డెస్క్: ఎన్ఐఏ కస్టడీలో ఉన్న ముంబయి ఉగ్రదాడి కేసులో ప్రధాన సూత్రధారి తహవ్వుర్ హుస్సేన్ రాణా వాయిస్, చేతిరాత శాంపిల్స్‌ని సేకరించేందుకు దిల్లీ ప్రత్యేక కోర్టు ఎన్ఐఏకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. తొలుత అరెస్టయిన సమయంలో తహవ్వుర్‌కు విధించిన 18 రోజుల కస్టడీ గడువు సోమవారంతో ముగియగా.. అతడిని ఎన్ఐఏ కోర్టులో హాజరు పరచగా 12 రోజుల పాటు కస్టడీ పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో మరికొన్ని రోజుల పాటు అతడు ఎన్ఐఏ కస్టడీలోనే ఉండనున్నాడు. దీంతో తహవ్వుర్ వాయిస్, చేతిరాత శాంపిల్స్ సేకరణకు ఎన్ఐఏ అనుమతి కోరగా అందుకు అనుమతించినట్లు తెలుస్తోంది. ఎన్ఐఏ అదుపులో ఉన్న రాణాను ఇటీవల ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారించారు. ఈ విచారణకు అతడు సహకరించకుండా.. తప్పించుకునే రీతిలో సమాధానాలు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ముంబయి ఉగ్రదాడులతో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో భాగంగా రాణా వెల్లడించినట్లు సమాచారం. తహవ్వుర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి. ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నాడన్న ఆరోపణలపై 2009లో అరెస్టయ్యాడు. అమెరికా జైల్లో శిక్ష అనుభవించిన అతడిని అప్పగింత ప్రక్రియలో భాగంగా భారత్‌కు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. 2008 నవంబర్ 26న 10 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ముంబయికి చేరుకుని.. ఛత్రపతి శివాజీ రైల్వే స్టేషన్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు మారణహోమం కొనసాగింది. ఈ ఘటనల్లో 18 మంది భద్రత సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడిన ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్రంగా కలిచివేసింది.\

## జూన్ 16 నుంచి యూపీఐ లావాదేవీలు ఇక మరింత వేగంగా!




ఇంటర్నెట్ డెస్క్: మనం ఎవరికైనా యూపీఐ పేమెంట్ చేశామనుకుందాం. ఆ లావాదేవీ విజయవంతంగా పూర్తవ్వడానికి కొంత సమయం పడుతుంది. క్యూఆర్ కోడ్ స్కాన్ చేశాక 'సక్సెస్' అని సందేశం వస్తేనే దాన్ని వ్యాపారికి/ దుకాణదారుడికి చూపించాకే వెళుతుంటాం. కొన్నిసార్లు ఎక్కువ సమయమే వేచి చూడాల్సి వస్తుంటుంది. ఇకపై ఆ సమయం దాదాపు 50 శాతం మేర తగ్గనుంది. జూన్ 16 నుంచి సవరించిన సమయం అమల్లోకి రానుంది. ఈ మేరకు వివిధ రకాల యూపీఐ లావాదేవీల గడువును సవరిస్తూ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ తాజాగా ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఒక లావాదేవీ పూర్తి కావడానికి పట్టే పూర్తి సమయాన్ని రెస్పాన్స్ టైమ్‌గా వ్యవహరిస్తారు. అంటే మనం ఏదైనా లావాదేవీ నిర్వహిస్తే దాని తుది సందేశం వచ్చేంత వరకు దాన్ని లావాదేవీ సమయంగానే వ్యవహరించాలి. ఎన్‌పీసీఐ తాజా ఆదేశాల ప్రకారం క్రెడిట్/ డెబిట్‌కు సంబంధించిన లావాదేవీల సమయం కేవలం 15 సెకన్లలోనే పూర్తి కానుంది. ప్రస్తుతం ఇది 30 సెకన్లుగా ఉంది. ఇదొక్కటే కాదు.. ట్రాన్జాక్షన్ స్టేటస్, ట్రాన్జాక్షన్ రివర్సల్, అడ్రస్ వ్యాలిడేషన్ సమయం కూడా 30 సెకన్ల నుంచి 10 సెకన్లకు తగ్గనుంది. యూజర్ ఎక్స్‌పీరియన్స్‌ను మెరుగుపరిచేందుకే ఈ మార్పులు చేపట్టినట్లు ఎన్‌పీసీఐ తన సర్క్యులర్‌లో పేర్కొంది. జూన్ 16 నుంచి రెస్పాన్స్ సమయం తగ్గేందుకు చర్యలు తీసుకోవాలని పేటీఎం, ఫోన్ పే వంటి పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, బ్యాంకులకు ఎన్‌పీసీఐ సూచించింది. ఉదాహరణకు.. ఎస్‌బీఐకి చెందిన ఓ వ్యక్తి ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతా కలిగిన దుకాణదారుడికి చెందిన ఖాతాకు యోనో యాప్ నుంచి పేమెంట్ చేశారనుకుందాం. ఆ లావాదేవీ పూర్తయ్యిందా లేదా అనేది ఐసీఐసీఐ బ్యాంక్ ధ్రువీకరించాలి. దాన్ని ఎన్‌పీసీఐ నెట్‌వర్క్ ద్వారా ఎస్‌బీఐ వినియోగదారుడికి చూపించాలి. ఇందుకోసం గతంలో 30 సెకన్లు పట్టేది. జూన్ 16 నుంచి 15 సెకన్లకు తగ్గనుంది. కేవలం చెల్లింపులకు సంబంధించిన లావాదేవీలే కాకుండా.. ఇతర యూపీఐ లావాదేవీల గడువు కూడా గణనీయంగా తగ్గనుందని నిపుణులు చెబుతున్నారు.

## ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండి..



### సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు


**హైదరాబాద్, :** ఆర్టీసీ కార్మికులు పంతాలకు పట్టింపులకో వెళ్లవద్దని సమ్మె ఆలోచన. వీడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తాము అధికారంలోకి వచ్చాక తీసుకున్న నిర్ణయాలతో ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోందని ఇటువంటి పరిస్థితుల్లో అవతలి వారు రాజకీయ ప్రేరేపితంతో కపుడు మంటతో, అసూయతో విషపు మాటలు నమ్మి సమ్మె బాట పడితే మొత్తం ఆర్టీసీ సంస్థనే దెబ్బతింటుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చించాలని మేము చేయగలిగింది ఏది ఉన్నా చేస్తామని అన్నారు. ఈ సంస్థ మీది అని గత ప్రభుత్వం హయాంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే బీఆర్ఎస్ పార్టీ 50 మంది కార్మికులను పొట్టనపెట్టుకుంది కానీ మీతో మాట్లాడలేదన్నారు. మేడే సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించి కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఏ కార్మిక సంఘాల నాయకులకైనా నా విజ్ఞప్తి ఒక్కటేనని రాష్ట్రానికి వచ్చే ఆదాయ లెక్కలన్నీ మీ ముందే ఉంచుతాను. ఏ పథకం ఆపాలో పథకం ఆపకూడదో మీరే చెప్పండన్నారు. రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యం బాగోలేదని కార్మిక సోదరులందరూ సహకరకించాలన్నారు. ఒక సంవత్సరం అయితే కుదురుకుంటామన్నారు.

# మాయదారి మధ్యవర్తిత్వం




పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చిందన్న చందంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు నడుం బిగించిన అగ్రరాజ్యాధినేత ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలతో పీటముడి మరింత బిగుసుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. క్రిమియా విషయంలో రష్యాకు అనుకూలంగా ఆయన చేస్తున్న ప్రకటనలు ఇందుకు ఆజ్యం పోస్తున్నాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం అనంతరం అధికారికంగా ఉక్రెయిన్ కు దఖలుపడిన క్రిమియా.. రష్యాకే చెందుతుందంటూ ట్రంప్ మహాశయుడు ప్రకటించడం విడ్డూరం కాక మరేమిటి? రష్యా దౌర్జన్యంగా క్రిమియాను ఆక్రమించిందన్న సంగతి ఆయనకు తెలియదనుకోవాలా లేక అంతర్జాతీయ సమాజం ఇప్పటికీ క్రిమియాను ఉక్రెయిన్ లో అంతర్భాగంగా పరిగణిస్తోందన్న వాస్తవాన్ని ఆయన విస్మరించారనుకోవాలా? నయానో భయానో యుద్ధాన్ని విరమింపజేసి, ఆ ఘనతను తన ఖాతాలో వేసుకునేందుకు ఉవ్విళ్లూరుతున్న అమెరికా అధ్యక్షుడు అందుకు అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాల పట్ల ప్రపంచ దేశాలు విస్తుపోతున్నాయి. కయ్యానికి కాలుదువ్విన రష్యా అధినేత పుతిన్ తరపున వకాల్తా తీసుకుంటూ, ఉక్రెయిన్ అధ్యక్షుడిపై చీటికీ మాటికీ ఒంటికాలిపై లేస్తున్న ట్రంప్ తీరు గర్హనీయం. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియల అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడితో భేటీ అయిన ట్రంప్ క్రిమియాను రష్యాకు అప్పగించేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందంటూ విలేఖరుల ఎదుట ఏకపక్షంగా ప్రకటించడం ఆయన తెంపరితనానికి నిదర్శనం. తమ భూభాగాన్ని రష్యా పరం చేయడం అంత తేలిక కాదని, రాజ్యాంగంలో మార్పులు చేయడంతోపాటు దేశవ్యాప్తంగా ఓటింగ్ నిర్వహించవలసి ఉంటుందని ఉక్రెయిన్ చెబుతున్న మాటల్ని ఆయన ఖాతరు చేయకపోగా, క్రిమియాలో అధికశాతం ప్రజలు రష్యన్ భాషనే మాట్లాడతారనీ, ఆ ప్రాంతంలో రష్యా ఎంతోకాలంగా తమ సబ్ మెరైన్లను మోహరించినందున అది రష్యాకే చెందుతుందనీ చేస్తున్న వితండవాదం నివ్వెరగొలుపుతోంది. మధ్యవర్తిగా ఇరు దేశాలకు సామరస్య పరిష్కారాన్ని చూపవలసిన బాధ్యతను విస్మరించి, ఒక పక్షాన్ని ఇలా భుజానికెత్తుకోవడం సిగ్గుచేటు. రష్యన్ భాషను ఎక్కువమంది మాట్లాడుతున్నంతమాత్రాన దానిపై అధికారం ఆ దేశానికే చెందుతుందని తీర్పు ఇవ్వడం సమంజసమేనా? ప్రజాస్వామ్యయుగంలో దురాక్రమణలు, దౌర్జన్యాలకు తావులేదని ఆయనకు చెప్పేదెవరు? పైపెచ్చు, యుద్ధ విరమణకు తాము రూపొందించిన శాంతి ఒప్పందంలో క్రిమియాను చేర్చి, ఉక్రెయిన్ ను ఒప్పించేందుకు ఆయన సామ దాన భేద దండోపాయాలన్నీ ప్రయోగిస్తున్నారు. దక్షిణ ఉక్రెయిన్ లో నల్లసముద్రం వెంబడి ఉన్న క్రిమియా ఓ ద్వీపకల్పం. సముద్రజలాల్లో దేశసరిహద్దుల పరిరక్షణకు క్రిమియా కీలకం కావడంతో రష్యా ఎప్పటినుంచో ఈ ప్రాంతంపై కన్నువేసింది. అందులో భాగంగానే క్రిమియాలో తమ నౌకాదళ స్థావరాల ఏర్పాటుకు సంబంధించి ఉక్రెయిన్ తో గతంలో కీలకమైన ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు క్రిమియాలోని కీలకమైన సెవస్తోపోల్ నౌకాశ్రయాన్ని 2042 వరకూ రష్యన్ నౌకాదళం వినియోగించుకునేందుకు ఉక్రెయిన్ అంగీకరించింది. ఈ ఒప్పందాన్ని 2047 వరకూ పొడిగించుకునే వెసులుబాటు కూడా ఉంది. ఈ నౌకాశ్రయంలో పదిహేనేళ్లుగా రష్యన్ ఆధిపత్యమే కొనసాగుతుండగా, అది చాలదన్నట్లు 2014లో యావత్తు క్రిమియాను ఆక్రమించుకోవడం పుతిన్ దురహంకారానికి నిదర్శనం. అంతేకాదు, 2022లో ఉక్రెయిన్ తో యుద్ధం ప్రారంభించాక, తమ దళాలను ఎక్కువగా క్రిమియాలోనే మోహరించింది. దాంతోపాటు, క్రిమియాను చేజిక్కించుకున్నాక ఇప్పటివరకూ ఎనిమిది లక్షలమంది రష్యన్లు ఆ ప్రాంతానికి వలస రాగా, లక్షకు పైగా ఉక్రేనియన్లు ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. క్రిమియాను స్థావరంగా చేసుకుని రష్యా సాగిస్తున్న దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ గత్యంతరం లేని పరిస్థితుల్లో క్రిమియాపై దాడులు చేస్తోంది. రష్యాతో క్రిమియాను అనుసంధానించే కీలకమైన వంతెనను సైతం ఉక్రెయిన్ రెండు దఫాలుగా విచ్ఛిన్నం చేసింది. అమెరికా ఆధ్వర్యంలో ఒకవైపు శాంతియత్నాలు జరుగుతున్నా, పుతిన్ సంయమనం పాటించకుండా ఉక్రెయిన్ పై దాడులు జరుపుతూనే ఉన్నారు. రెండో ప్రపంచయుద్ధ విజయానికి 80వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు యుద్ధ విరమణను పాటిస్తున్నట్లు పుతిన్ ప్రకటించడం కంటితుడుపు చర్య మాత్రమే. ఆ తర్వాత మళ్లీ దాడులు ప్రారంభించరనే గ్యారంటీ ఏమీ లేదు. రష్యా దుందుడుకుతనానికి ముకుతాడు వేయవలసిన ట్రంప్ మహాశయుడు మాత్రం ఉక్రెయిన్ మెడలు ఎలా వంచాలా అన్నదే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయా దేశాల చరిత్ర తెలియకుండా, అక్కడి సంస్కృతి సాంప్రదాయాల గురించి అధ్యయనం చేయకుండా, ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా ఫలానా దేశాన్ని స్వాధీనం చేసుకుంటాం, ఫలానా దేశాన్ని నాశనం చేస్తామంటూ వదరుబోతు మాటలు మాట్లాడటం ఆయనకు ఒక అలవాటుగా మారింది. ఒక భూభాగాన్ని ఆక్రమించి దీర్ఘకాలం తమ అధీనంలో ఉంచుకున్నంతమాత్రాన అది ఆ దేశానికే చెందుతుందని తీర్పు చెప్పడానికి తనకున్న అర్హతలేమిటో ట్రంప్ ఆత్మావలోకనం చేసుకోవడం మంచిది.

# శీతల పానీయాలతో ఆరోగ్యానికి చేటు



పిల్లల నుంచి పెద్దవారి వరకు కూల్ డ్రింక్స్ ఎంతో ఇష్టపడి తాగుతూ ఉంటారు. నిజానికి ప్రతి రోజు కూల్ డ్రింక్స్ తాగేవారు కూడా ఉంటారు. ఇలా తాగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. వేసవికాలంలో చల్లదనం కోసం వీటిని మరింతగా తాగుతారు. ఇందులో ఉండే రసాయనాలు ఎముకల సమస్యలతో పాటు ఎన్నో రకాల దీర్ఘకాలిక వ్యాధులకు దారీ తీస్తుంది. స్నేహితుల్తో టైమ్ పాస్ కోసం, తిన్నది అరిగించుకోవ్డం కోసం, చాలా మంది కూల్ డ్రింక్స్ తాగుతుంటారు. కొందరికి సందర్భం ఏదైనా చల్లగా ఒక డ్రింక్ కడుపులో పడితే ఆ హాయే వేరు. కానీ, శీత్ల పానీయే కదా అని అదే పనిగా తాగితే కొంప మునిగి. శీతల పానీయాలను ఎక్కువగా తాగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వ్యాపిస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చూడ్డానికి రకరకాల రంగుల్లో, చల్లగా ఉంటాయి కూల్ డ్రింక్స్. ఇటీవ్ల కాలంలో వీటిని తాగే వారి సంఖ్య విప్రీతంగా పెరిగింది. స్నేహితులను కలిసినప్పుడు, రెస్టారెంట్‌కు వెళ్లిన్ప్పుడు ఇలా సంద్ర్భం ఏదైనా కూల్ డ్రింక్స్‌ను తాగుతున్నారు. వేసవి వ్స్తే ఇంకా ఎక్కువగా శీతల పానీయాలు సేవిస్తున్నారు. కానీ కూల్‌డ్రింక్స్‌ను అదే ప్నిగా తాగ్డం వ్ల లేనిపోని రోగాల్ని కొని తెచ్చుకున్నే అని వైద్యులు చెబుతున్నారు. అతిగా కూల్ డ్రింక్స్ తాగడం వల్ల దీర్ఘ్కాలిక వ్యాధులు వ్స్తాయ్ని హెచ్చ్రిస్తున్నారు. కూల్ డ్రింక్స్ తాగడం వలన పురుషుల కంటే మహిళల్లోనే ఎక్కువ శాతం సైడ్ ఎఫెకట్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. లివర్ క్యాన్సర్‌తో పాటు ప్రెగ్నెన్సీ , గుండెపోటు ఇలాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఈ శీతల పానీయాలు తాగడం వలన మహిళల్లో ఫై బ్రోస్ , ఫిరోసిస్ వంటి కాలేయంలో మంట వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. సాధార్ణంగా 250 -300 మిల్లీ లీటర్ల కూల్ డ్రింక్‌లో 150-200 క్యాల్రీలు ఉంటాయి. కూల్ డ్రింక్‌లో అధిక ఫ్రోక్టోజ్ ఉంటుంది. దీని వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. ఫ్లితంగా డ్యాబెటిస్, బీపీ, గుండె జ్బులు వచ్చే అవకాశం ఉంది. రోజూ కూల్ డ్రింక్స్ తాగే వారిలో అందులో ఉన్న ఫాస్ప్రిక్ యాసిడ్ వల్ల జీర్ణ వ్యస్థ దెబ్బ్తింటుంది. తిన్న ఆహారం జీర్ణం కావ్డానికి ఉప్యోగ్ప్డే కాంపనెంట్ హైడ్రాలిక్ యాసిడ్ ఉప్యోగ్పుతుంది. ఇది మ్న పొట్టోనే ఉత్ప్తి అవుతుంది. కూలా డ్రింక్స్ తాగిన్ప్పుడు అందులో ఉండే రసాయ్నం ఈ యాసిడ్‌తో క్లిసిన్పుడు జీర్క్రియ్ల మీద విప్రీత్మైన ప్రాభవం ప్డుతుంది. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కూల్డ్రింక్ కంపెనీలు ఏటా ఏడు వేల కోట్లు దోచుకుంటున్నాయి. ప్రజల డబ్బుతో హీరోగా, క్రీడాకారులుగా, అవార్డు గ్రహీతలు పెద్దమనుషులు గా చలామణి అవుతున్నవారు కోట్లల్లో డబ్బు తీసుకుని ప్రజా ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే వాణిజ్య ప్రకటనలు ఇస్తున్నారు. వీరిపై క్రిమినల్ కేసులు బనాయించాల్సిన ప్రభుత్వం వీరిని, అవార్డులతో సత్కరించడం సిగ్గుచేటు. కూల్డ్రింకులు పిహెచ్ శాతం టాయిలెట్ క్లినర్స్ యాసిడ్ తో సమానంగా ఉంటుంది. ఇది శరీరానికి చాల ప్రమాదకరం. స్థూలకాయం, ఊపిరి తిత్తులు, బి. పి, షుగర్, ఎముకల మెత్తబడి పోవడం, కీళ్ల నొప్పులు అధికంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థను ధ్వంసం చేసి, రీనల్ ఫైల్యూర్ కు దారి తీస్తుంది. గర్భిణీ స్త్రీలు కూల్డ్రింకులు సేవిస్తే పుట్టబోయే పిల్లలు %-% పిండం పై ప్రభావం ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులు, కిడ్నీ, లివర్, క్యాన్సర్ బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. తరచుగా అధిక మొత్తంలో చక్కెరతో కూడిన శీతల పానీయాలు మన దైనందిన జీవితంలో పాతుకుపోయాయి. శీతల పానీయాలలో అధిక చక్కెర కంటెంట్ ఇన్సులిన్ నిరోధకతకు దారి తీస్తుంది మరియు టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది, చక్కెర శీతల పానీయాల అధిక వినియోగం రక్తంలో చక్కెర స్థాయిలు మరియు హృదయనాళ ఆరోగ్యంపై వాటి ప్రభావం కారణంగా రక్తపోటు, కరోనరీ ఆర్టరీ వ్యాధి స్ట్రోక్‌తో సహా గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. శీతల పానీయాలలో అధిక స్థాయి చక్కెర మరియు కెఫిన్ పురుషులు మరియు స్త్రీలలో పునరుత్పత్తి ఆరోగ్యం మరియు సంతానోత్పత్తిని ప్రతికూలంగా ప్రభావితం చేయవచ్చు. సాఫ్ట్ డ్రింక్స్‌లో ఫాస్పోరిక్ యాసిడ్ ఉంటుంది, ఇది కాల్షియం శోషణకు ఆటంకం కలిగిస్తుంది మరియు ఎముక సాంద్రత నష్టానికి దోహదం చేస్తుంది, ముఖ్యంగా పిల్లలు మరియు పెద్దలలో బోలు ఎముకల వ్యాధి, పగుళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. కూల్ డ్రింక్స్ తాగడం వల్ల బరువు పెరగడం, దంత సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం, డీహైడ్రేషన్, కిడ్నీ సమస్యలు మరియు క్యాన్సర్ వచ్చే ప్రమాదం వంటి అనేక ప్రతికూల ఆరోగ్య ప్రభావాలు ఉంటాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి శీతల పానీయాల వినియోగాన్ని పరిమితం చేయడం మరియు నీరు, హెర్బల్ టీ లేదా సహజ పండ్ల రసాలు వంటి ఆరోగ్యకరమైన పానీయాల ఎంపికలను ఎంచుకోవడం ఉత్తమం. మజ్జిగ, కొబ్బరినీళ్లు ఇవి అందుబాటులో లేకపోతే ఇంటిలోనే అల్లంతో చేసినటువంటి నీళు ,,పుదీనా, కొత్తిమీర, టమాట, కరివేపాకు, మునగాకు వంటి ఆకులను ఉపయోగించి తయారు చేసినటువంటి వాటిని తాగితే ఆరోగ్యానికి మంచిది. ఇంకా ఈ వేసవికాలంలో నిమ్మరసంలో ఉప్పు వేసుకుని తాగిన, వేసుకోకుండా తాగిన కూడా ఆరోగ్యానికి మంచిదే. అందుకే ఇంట్లో ఉన్నటువంటి వస్తువులతో మాత్రమే మనం జ్యూస్ చేసుకుని తాగాలి. అలా అయితేనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# ఫోన్‌కు దూరమైతే ప్రశాంతతకు చేరువ



ఇటీవల భారత్‌లో విడుదలైన సివిల్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వ్యక్తుల ఇంటర్వ్యూలను వార్తా పత్రికలలో చూసినపుడు చాలా మంది కూడా నా ఈ అత్యుత్తమ ర్యాంక్ రావడానికి ప్రధాన కారణం మొబైల్ ఫోన్ వాడలేదు అందుకే సాధించగలిగాను అనే వాక్యాలు నిజంగానే మొబైల్ ఫోన్ వాడితే అంత నష్టం జరుగుతుందా.. యువతను ఆలోచనలో పడేసినట్లు అయ్యింది. నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవనశైలిలో తప్పనిసరిగా మారిపోయింది. సమాచారాన్ని సులభంగా పొందడానికి, ప్రపంచంతో అనుసంధానం కోసం, మన వృత్తిపరమైన పనులు నిర్వహించడానికి కూడా ఇది అవసరమైన సాధనమైంది. కానీ, అదే మొ బైల్ ఫోన్ మన మానసిక స్థిరత్వాన్ని, ఏకాగ్రతను, భావోద్వేగ నియంత్రణను మెల్లగా దెబ్బతీస్తోంది. నేటి ఆధునిక ప్రపంచంలో మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా విజయం సాధించడంలో ఒక ముఖ్యమైన అంశం. మొబైల్ ఫోన్‌ను నియంత్రించడం ద్వారా మనం మన స్వీయ నియంత్రణను మెరుగుపరుచుకోవచ్చు. ఇది కేవలం చదువులకే కాదు, జీవితం మొత్తానికి కూడా మంచి మార్గనిర్దేశం అవుతుంది. ఏ రోజు కూడా మొబైల్ ఫోన్ వాడలేదు అందుకే సివిల్స్ లో మంచి ర్యాంక్ అనే వాక్యం, మానసిక స్థిరత్వం మరియు దీర్ఘకాలిక లక్ష్య సాధనానికి ఎంతటి ప్రాధాన్యం ఉన్నదీ స్పష్టం చేస్తుంది. సివిల్స్ పరీక్షలు వంటి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోటీ పరీక్షలకు సిద్ధం కావాలంటే ఏకాగ్రత, పట్టుదల, నిర్ణయం తీసుకోవడంలో మెళకువలు చాలా అవసరం. విజయం సాధించడానికి సహనం మరియు నిబద్ధత చాలా ముఖ్యం. అలాంటి సందర్భంలో వరంగల్ కి చెందిన సాయి శివాని మొబైల్ ఫోన్ వాడకుండా సివిల్స్ లో మంచి ర్యాంక్ సాధించారు. సివిల్ సర్వీసుల పరీక్షకు సిద్ధం అవ్వడానికి సమయం కేటాయించడం చాలా ముఖ్యం. ఫోన్ వాడకపోవడం వల్ల సమయం ఆదా అవుతుంది, ఆ సమయాన్ని చదవడానికి మరియు అభ్యసించడానికి ఉపయోగించవచ్చు. సాయి శివాని మొబైల్ ఫోన్ వాడకపోవడం వల్ల తనలో ఉన్న మానసిక స్థితిని ఎంతగానో బలోపేతం చేసిందని చెప్పవచ్చు. మానసిక శాస్త్ర పరంగా, మొబైల్ ఫోన్ వాడకం ఎక్కువైతే డిజిటల్ డిపెండెన్సీ పెరిగి, ఏకాగ్రత లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇంటర్నెట్ నోటిఫికేషన్లు, సోషల్ మీడియా అప్డేట్లు మనలో ఓ నిరంతర అస్థిరతను, మనసులో వ్యాకులత ను పుట్టిస్తాయి. ఫలితంగా, దీర్ఘకాలికంగా చదువుపై సమగ్ర దృష్టి పెట్టడం కష్టమవుతుంది. కాగ్నిటివ్ సైకాలజీలో చెప్పినట్టు, మన మెదడు ఒక సమయంలో పరిమిత సమాచారం మాత్రమే ప్రాసెస్ చేయగలదు. మొబైల్ ఫోన్ వాడకం వల్ల మెసేజ్ లు, సోషల్ మీడియా ద్వారా మన లో ఉన్న ఏకాగ్రతను తగ్గిస్తుంది. ఇది వర్కింగ్ మెమొరీ లో గందరగోళాన్ని కలిగిస్తుంది, ఎక్కువ కాలం నేర్చుకోవాలనే ఆసక్తిని తగ్గిస్తుంది. మొబైల్ వాడకంతో చదివేటప్పుడు మధ్య మధ్యలో పదే పదే అటెన్షన్ కోల్పోవడం జరుగుతుంది. దీనినే మనం అటెన్షన్ రెసిడ్యూ అని పిలుస్తారు. ఒక పని నుండి మరొక పనికి మారినపుడు, మన మెదడు పూర్తిగా కొత్త పనిలో మునిగిపోవడానికి కొంత సమయం పడుతుంది. ఈ వరుస మధ్యలో మొబైల్ చూసి తిరిగి చదువుకు వస్తే, కాన్సెంట్రేషన్ పెరుగడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఎక్కువగా మొబైల్ వాడడం వల్ల మానసిక ఆందోళన, నిద్ర సరిగా రాకపోవడం, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు పెరుగుతున్నాయని, ఎక్కువ స్క్రీన్ టైం వాడే యువతలో మానసిక అసంతృప్తి స్థాయి ఎక్కువగా ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. టైమ్ మేనేజ్మెంట్ లో అసమర్థత, ముఖ్యంగా నిర్దిష్ట లక్ష్యాలపై పనిచేసే సమయంలో మొబైల్ వాడకం వల్ల అనుకున్న సమయానికి లక్ష్యాన్ని చేరుకోకపోవడం జరుగుతుంది. చదువుకునే సమయానికి పూర్తిగా మొబైల్ దూరంగా ఉంచుకోవడం ద్వారా, అభ్యర్థి మనస్సు పూర్తిగా ఒకే పనిపై దృష్టిని పెట్టె సామర్థ్యాన్ని పొందుతాడు. ఇది నెమ్మదిగా ఫ్లో స్టేట్ లోకి ప్రవేశించేందుకు దోహదం చేస్తుంది. ఫ్లో స్టేట్ అనేది అత్యధిక శక్తి ఉత్పాదకతను, సృజనాత్మకతను మెదడుకు అందిస్తుంది. మొబైల్ వాడకాన్ని నియంత్రించడం (సెల్ఫ్ కంట్రోల్) వల్ల అ భ్యర్థి తన తాత్కాలిక సంతోషాన్ని నియంత్రించి, దీర్ఘ కాలిక లక్ష్యాలపై దృష్టిపెట్టే శక్తిని పెంపొందించుకుంటారు. ఇది శాశ్వత సంతోషాన్ని అందిస్తుంది అనే భావనకు సంబంధించినది మెరుగుపరచుకోవడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది. మొబైల్ డిస్ట్రాక్షన్ల నుం చి దూరంగా ఉండడం, రోజువారీ పాఠ్యాంశాలను పూర్తి చేయడం ద్వారా అభ్యర్థిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నేను నా లక్ష్యాన్ని చేరుకోగలను అనే భావన పెరుగుతుంది. ఫోన్ వాడకం లేకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండ టం వల్ల ఒత్తిడి మరియు ఆందోళన తగ్గి ప్రత్యేకించి పరీక్షల సమయం లో పరీక్ష ఆందోళన తగ్గించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. మానసిక ఆరోగ్య పరంగా, తక్కువ మొబైల్ వాడకం మానసిక ప్రశాంతతను, భావోద్వేగ నియంత్రణను పెంచుతుంది. ఇది పరీక్ష స మయాల్లో ఒత్తిడిని తగ్గించి, ఉత్తమప్రతిభను ప్రదర్శించడానికి దోహదం చేస్తుంది.

ప్రభాత సూర్యుడు
https://www.facebook.com/prabhathasuryudu
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# అడ్డూఆపూ లేని అవినీతి!

## (విశ్లేషణ)

అవినీతిపై ప్రభుత్వాల పోరాటం ఎప్పుడు మొదలైందో తెలియదు గానీ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా, ఆ పోరాటం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. పుట్టలకొద్దీ వెలుగుచూస్తున్న అవినీతిపరుల బాగోతాన్ని చూస్తుంటే, మన నేతల చేతలు మాటలకే పరిమితమవుతున్నాయని అనిపించకమానదు. పత్రికల్లో పతాక శీర్షికలకు ఎక్కుతున్న అవినీతిపరుల నిర్వాకాన్ని చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మొన్నటికి మొన్న వందకోట్ల అవినీతి తిమింగలాన్ని అవినీతి నిరోధక శాఖ అరెస్ట్ చేసిందన్న వార్త తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును పర్యవేక్షించిన ఓ ఉన్నతాధికారిపై ఎసిబి జరిపిన దాడుల్లో దాదాపు వంద కోట్ల రూపాయల విలువైన అక్రమాస్తులు బయటపడ్డాయి. సదరు మహాశయుడు భారీయెత్తున పొలాలు, విల్లాలు, నగానట్రా సమకూర్చుకున్నట్లు వెల్లడైంది. సోదాలు ఇంకా జరుగుతున్నందున ఈ ఆస్తుల విలువ ఎంతకు చేరుతుందో అంచనా వేయలేం. ఈ కేసులో నిజానిజాలు ఎలా ఉన్నా, పత్రికల్లో వచ్చిన ఈ వ్యవహారాన్ని చూసి, ఈ దేశంలో అవినీతి ఎప్పుడు అంతమవుతుందోనని సామాన్య జనం నిట్టూర్పు విడిచి ఉండవచ్చు. కానీ, అవినీతికి చిరునామాగా మారిన రాజకీయ వ్యవస్థ మారనంతకాలం అవినీతిని దేశంనుంచి పారదోలడం అత్యాసే అవుతుందని మాత్రం ఘంటాపథంగా చెప్పవచ్చు. దేశంలో పెచ్చుమీరుతున్న అవినీతి గురించి సర్వోన్నత న్యాయస్థానం సైతం పలు సందర్భాల్లో ఆందోళన వెలిబుచ్చినా మన నాయకమ్మన్యులలో చలనం మాత్రం కలగడం లేదు. పటుతరమైన చట్టాలు చేసి, అవినీతిపై ఉక్కుపాదం మోపి అందరికీ ఆదర్శంగా నిలవాల్సిన రాజకీయ నేతలే కాసులకు కక్కుర్తిపడి, దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారు. అవినీతిని అరికడతామంటూ ప్రతినలు పలికే నేతలు ఆచరణలో అందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తించడం దౌర్భాగ్యం కాక మరేమిటి? అవినీతి కేసులలో ఇరుక్కుని బెయిల్ పై బయటకు వచ్చినవారే అక్రమాలను అరికడతామంటూ ప్రగల్భాలు పలుకుతుంటే నమ్మడం ఎలాగంటూ సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీయే ఒక సందర్భంలో ఆక్రోశం వెలిబుచ్చారంటే రాజకీయాలు నైతికంగా ఎంతగా పతనమయ్యాయో అర్థం చేసుకోవచ్చు.లోక్‌సభకు కొత్తగా ఎన్నికైనవారిలో 251 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆ మధ్య అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ చేపట్టిన అధ్యయనంలో తేలడం ఇందుకు మరో ఉదాహరణ. ఆ మాటకొస్తే, అవినీతిని అరికట్టేందుకు మనకు ఉన్న సంస్థలు, చట్టాలు బోలెడు. అవినీతి నిరోధక శాఖ, కేంద్ర దర్యాప్తు సంస్థ, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ వంటి సంస్థలు, అవినీతి నిరోధక చట్టం, ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్, ప్రజావేగుల చట్టాలు, సమాచార హక్కు చట్టం వంటివి అనేకం ఉన్నా, అవినీతి అణువైనా తగ్గకపోవడానికి కారణాలు అనేకం. దర్యాప్తు సంస్థలు ఎంతో శ్రమించి అవినీతిపరులను గుర్తించి అరెస్టు చేస్తున్నా, ఆయా కేసులలో శిక్షపడుతున్నది కొద్దిమందికి మాత్రమేనంటే ఆశ్చర్యం కలుగకమానదు. చట్టాలలోని లొసుగులు, న్యాయస్థానాల్లో ఏళ్లూపూళ్లూ పడుతున్న విచారణ, సరైన సాక్ష్యాధారాలు చూపలేకపోవడం వంటివి ఇందుకు కొన్ని కారణాలుగా చెప్పుకోవచ్చు.ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే జనాభాతో కిటకిటలాడే ఆసియా దేశాలలో అవినీతి మరీ పెచ్చరిల్లిపోతోంది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన ర్యాంకుల్లో మొత్తం 180 దేశాల జాబితాలో భారత దేశానిది 96వ స్థానం. ఈ ర్యాంకు ఏ ఏటికాయేడు అంతకంతకు దిగజారిపోతూ ఉండటం మరీ సిగ్గుచేటు. ఇక పాకిస్తాన్ వంటి దేశాల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ప్రపంచవ్యాప్తంగా ఏటా ట్రిలియన్ డాలర్లు అవినీతిపరుల ఖాతాల్లోకి చేరుతోందంటూ ఆ మధ్య ఐక్యరాజ్య సమితి సైతం ఆందోళన వెలిబుచ్చింది. అవినీతికి అడ్డుకట్ట వేయగలిగితే ప్రభుత్వాలకు మరింత ఆదాయం సమకూరుతుందనడంలోనూ, ప్రజల జీవితాలు మెరుగుపడతాయనడంలోనూ సందేహం లేదు.అయితే పిల్లిమెడలో గంట ఎవరు కడతారన్నదే ప్రశ్న. అవినీతి నిర్మూలన ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు. ప్రజలూ కీలక పాత్ర పోషించవలసిందే. అవినీతికి తాము దూరంగా ఉండటంతోపాటు అవినీతిపరులను ఎక్కడికక్కడ నిలదీయగలగాలి. ప్రజాచైతన్యం రగిలితే అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరుగెడతాయి. అదే సమయంలో ప్రభుత్వాలు చట్టాలలోని లొసుగులను సవరించి, చట్టాలను లోపరహితంగా రూపొందించాలి. అవినీతిపరులకు కఠిన శిక్షలు విధించేలా చట్టాలను సవరించాలి. ప్రభుత్వ కార్యకలాపాలను వీలైనంతవరకూ ఆన్‌లైన్ విధానం ద్వారా నిర్వహిస్తే అవినీతికి ఆస్కారం ఉండదు. బొగ్గు గనులను వేలం వేసేందుకు ఆన్‌లైన్ విధానం తీసుకురావడం వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందన్న వాస్తవాన్ని విస్మరించకూడదు.

## మమ్మల్ని రక్షించండి.. సాయం కోసం ఇజ్రాయెల్ వేడుకోలు..!

# ఒకవైపు కార్చిచ్చు, మరోవైపు ఇసుక తుఫాన్‌తో..





ఇజ్రాయెల్‌లోని జెరూసలేం శివార్లలో కార్చిచ్చు అంటుకుంది. కేవలం 24 గంటల్లోనే వేలాది మంది నివాసితులను అక్కడి నుంచి అధికారులు ఖాళీ చేయించారు. ఒకవైపు కార్చిచ్చుతో మండిపోతున్న ఇజ్రాయెల్‌ను ఇసుక తుఫాన్ మరింత అతలాకుతలం చేస్తోంది.ఈ రెండు ప్రకృతి విపత్తులతో ఇజ్రాయెల్ దేశం చిగురుటాకులా వణికిపోతుంది. తమను అదుకోవాలంటూ ఇప్పటికే ఆ దేశం ప్రపంచ దేశాల సాయాన్ని అర్థించింది. ఇజ్రాయెల్‌లో మరణించిన సైనికుల స్మారక దినోత్సవం నాడు ఈ భారీ కార్చిచ్చు అంటుకుంది. ప్రధాన రూట్ 1 జెరూసలేం నుండి టెల్ అవీవ్ హైవే వెంబడి మంటలు ఎగిసిపడుతున్నట్లు వీడియోలు బయటికి వచ్చాయి. చుట్టుపక్కల కొండలపై దట్టమైన పొగ కమ్ముకుంటోంది. చాలా మంది తమ కార్లను వదిలి మంటలకు దూరంగా పారిపోతున్నట్లు వీడియోల్లో చూడొచ్చు.ఈ కార్చిచ్చును ఆర్పేందుకు 160 కి పైగా రెస్క్యూ, అగ్నిమాపక బృందాలు అగ్నిమాపక కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నాయి. డజన్ల కొద్దీ విమానాలు, హెలికాప్టర్లు మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. దేశ సైన్యం కూడా రెస్క్యూ కార్యకలాపాలకు సహాయం చేస్తోందని అధికారులు వెల్లడించారు. అయితే, పొడి వాతావరణ పరిస్థితులు, బలమైన గాలుల కారణంగా కార్చిచ్చు ప్రమాదకరంగా వ్యాప్తిస్తోందని, ఇది సహాయక కార్యక్రమాలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో జరిగిన అగ్నిప్రమాదాల్లో ఇదే అతిపెద్దదిగా ప్రభుత్వం పేర్కొంది. మంటలు చెలరేగుతున్న ప్రాంతాల్లో, అడవులలోకి ప్రజలను నిషేధించారు. మంటలు చెలరేగిన రూట్ 1తో సహా అనేక రోడ్లను ఇప్పటికే మూసివేశారు. గంటకు 90-100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున మంటలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని సమాచారం. ఇజ్రాయెల్ వైమానిక దళం 18,000 లీటర్ల అగ్నిమాపక సామగ్రిని నిల్వ చేయగల %జ-130జీ% సూపర్ హెర్క్యులస్ భారీ రవాణా విమానాలను రెస్క్యూ పనుల కోసం మోహరించినట్లు తెలుస్తోంది. ఈ మంటల్లో ఇప్పటికే దాదాపు 3,000 ఎకరాల భూమి కాలిపోయినట్లు సమాచారం. మంటలను ఆర్పడానికి ఇటలీ, క్రొయేషియా మూడు అగ్నిమాపక విమానాలను పంపుతాయని భావిస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. సాయం కోసం గ్రీస్, సైప్రస్, బల్గేరియాలకు కూడా విజ్ఞప్తి చేసినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇకవైపు కార్చిచ్చు భయపెడుతుంటే.. మరోవైపు ఇసుక తుఫాన్‌ను ఇజ్రాయెల్‌పై పగబట్టినట్లు ముంచుకొచ్చింది. బుధవారం ఇజ్రాయెల్‌ను తీవ్రమైన ఇసుక తుఫాను తాకింది. దక్షిణ ఇజ్రాయెల్‌లోని నెగెవ్ ఎడారి, బీర్షెబాను చుట్టుముట్టిన భారీ ధూళి మేఘం ఆవరించింది. నెగెవ్‌లోని ఇజ్రాయెల్ సైనిక స్థావరానికి ఇసుక తుఫాను చేరుకుందని స్థానిక మీడియా నివేదించింది.

## బిహార్ అసెంబ్లీ ఎన్నికలు..

# కుల గణనకు కేంద్రం ఓకే! అసలు మోదీ ప్లాన్ ఏంటి?



బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుల ఆధారిత జనాభా గణనను ఆమోదించడం ద్వారా పెద్ద ట్రంప్ కార్డును వాడింది.కాంగ్రెస్ పార్టీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కుల గణనను నిరంతరం డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అదే సమయంలో బిహార్ రాజకీయాల్లో కాంగ్రెస్ మిత్రపక్షమైన RJD నాయకుడు తేజస్వి యాదవ్ కూడా కుల గణనను డిమాండ్ చేస్తున్నారు. కానీ, మోదీ ప్రభుత్వం కుల గణనను ప్రకటించడం ద్వారా కాంగ్రెస్, RJD నుండి ఈ అంశాన్ని లాక్కున్నట్లు అయింది. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలు కుల గణనకు సంబంధించి తమ వ్యూహాన్ని పునఃపరిశీలించవలసి ఉంటుంది.గత కొన్ని సంవత్సరాలుగా, రాహుల్ గాంధీ, ప్రతిపక్ష పార్టీలు కుల గణన డిమాండ్ కోసం కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తున్నాయి. రాహుల్ గాంధీ తన ప్రసంగాలలో, ప్రచారాలలో చాలాసార్లు తన ప్రభుత్వం ఏర్పడితే కుల గణన నిర్వహిస్తామని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తి వేస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం కులగణన చేస్తామని ప్రకటించడంతో ప్రతిపక్షాల వ్యూహాన్ని దెబ్బ కొట్టినట్లు అయింది. ఈ నిర్ణయం బీజేపీకి బీహార్ ఎన్నికలకు ముందు రాజకీయంగా చాలా కీలకంగా మారనుంది. దీని కారణంగా, ఒక ప్రధాన ఎన్నికల అంశం కాంగ్రెస్, ప్రతిపక్షాల చేతుల్లోంచి జారిపోయినట్లే.బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని మోదీ కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు కుల గణనను వ్యతిరేకించాయని బీజేపీ ఆరోపిస్తోంది. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన అన్ని జనాభా లెక్కల్లో కులాలను లెక్కించలేదని అన్నారు. కులాల సరైన జనాభా గణన నిర్వహించాలనే ఉద్దేశ్యాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ చూపించలేదని, 2010లో అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ లోక్‌సభలో కుల గణనను కేబినెట్‌లో పరిశీలిస్తామని చెప్పారని, అయితే దీని తర్వాత ఒక కేబినెట్ గ్రూప్ మాత్రమే ఏర్పడిందని, ఆ కమిటీ సిఫార్సులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల డేటాను సేకరించడానికి బదులుగా సామాజిక-ఆర్థిక సర్వే మాత్రమే నిర్వహించిందని బీజేపీ ఆరోపించింది. కుల గణనను కాంగ్రెస్ రాజకీయ ఆయుధంగా మాత్రమే ఉపయోగిస్తున్నాయని బీజేపీ చెబుతోంది.

కుల గణన అంటే ఏమిటి?

కుల గణనలో దేశ పౌరుల కులం ఆధారంగా డేటాను సేకరిస్తారు. దీని వలన ఏ కులం, ఏ వర్గాల జనాభా ఇంకా సామాజిక ప్రయోజనాలను పొందలేదో తెలుస్తుంది. ఈ జనాభా గణనను మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. అయితే ఇప్పటివరకు సామాజిక-ఆర్థిక జనాభా గణన మాత్రమే నిర్వహించారు.

# మావోయిస్టులతో చర్చలపై మీమాంస దేనికి?

దేశంలోని ప్రధాన మీడియా ప్రస్తుతం రెండు అంశాలను తీవ్రంగా చర్చిస్తున్నవి. ఒకటి కాశ్మీరులోని పహ ల్గంలో ఉగ్రవాద హంతకముఠా అమాయకులను అమానుషంగా చంపిన సంఘటన కాగా రెండోది మావోయిస్టులని ఏరి వేయటానికి వేలాదికేంద్ర బలగాలు కర్రిగుట్టలను దిగ్బంధం చేసిన విషయాలనే జనం గురించే చర్చించుకుంటున్నారు. రెండీంటిని ఒకే ఘాట కట్టలేము. కాశ్మీర్లో జరిగిన కిరాతకం నిర్ధాక్షిణ్యంగా అణచివేయాల్సింది. వారితో చర్చలు అంటూ ఏమీ లేవు వారు విదేశీ శత్రువులు.కానీ మావోయిస్టు సమస్య అలాంటిది కాదు. మావోయిస్టులు మన పౌరులు.మన పౌర సమాజంలో వచ్చిన అసంతృప్తి, అన్యాయాలకు సంబంధించిందిన అంశాలపై వారు పోరాడుతున్నారు. వారి సమస్య మన పరిధిలో ఉన్నదే. ఈ మధ్యకాలంలో మావోయిస్టులు కూడా తమ పోరాటాన్ని ఆపి ప్రభుత్వంతో చర్చలకు రావటానికి సిద్ధపడటం అనేది ఒక మంచి పరిణామం. దీని నందిపుచ్చుకొని ప్రభుత్వం సామరస్య పూర్వకంగా చర్చలు జరిపి సమాజంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టపరచటానికి దోహదపడాలని అందరూ కోరుకుంటున్నారు. మనకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం మావోయిస్టుల ప్రధాన కేంద్రాలను వేలాదికేంద్ర బలగాలు చుట్టుముట్టాయని, వారు ప్రస్తుతం స్థావరాలుగా ఏర్పాటు చేసుకున్న కర్రెగుట్టలను పూర్తిగా కేంద్రబలగాలు స్వాధీ నం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. గత నాలుగు రోజుల్లోనే 40 మందికి పైగా చనిపోయినట్లు తెలుస్తుంది. మావోయిస్టు ముఖ్య నాయకత్వం అంతా దిగ్బంధంలో ఉ న్నట్లు కూడా అర్థమవుతుంది. ఇప్పుడు ఏం జరుగుతుందో అని ఆందోళనతో జనాలు ఎదురుచూస్తున్నారు. మావోయిస్టులకుగత రెండు మూడు నెలలుగా మధ్య భారత దేశం లో భద్రతా దళాలకు మరియు మావోయిస్టుల మధ్య జరుగుతున్న కౌంటర్లు, ఎన్కౌంటర్లు పెద్ద చర్చనీయంగామారినవి. చత్తీస్గఢ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర , ఝార?ం డ్, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో వారానికి ఒకటో రెండో ఎన్కౌంటర్లు అవుతున్నవి. ఇరవై ముప్పై మంది మావోయిస్టులు మరియు మావోయిస్టులను బలపరుస్తున్న ఆదివాసులు చనిపోవడం జరుగుతుంది. 2026 మార్చి 31 నా టికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తానని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పదేపదే ప్రకటనలు చేస్తున్నాడు. నక్సలైట్లు ఇంత కిష్టమైన పరిస్థితిని చరిత్రలో ఎప్పుడు ఎ దుర్కోలేదు. ఇంత రక్షణ స్థితిలోకి నెట్టబడిందీ లేదు. అయితే ఈ పరిణామాలన్నింటితో బాగా నష్టపోతుం ది మాత్రం ఆదివాసీలే. మావోయిస్టు దళాలలో ఎక్కువగా ఉన్నది ఆదివాసీలే .కాబట్టి చనిపోయిన వారిలో కూడా వారే ఎక్కువగా ఉంటున్నారు. పోలీసు వారికి ఇన్ఫర్మేషన్ ఇస్తున్నారనే పేరిట మావోయిస్టులు కూడా అనేకమంది ఆదివాసులనే చంపారు. కేంద్ర బలగాల మరియు మావోయిస్టుల రణరంగ క్షేత్రం మాత్రం దండకారణ్యమే. అక్కడి నివసించే వారిలో నూటికి 90 మంది ఆదివాసీలే. వారు అత్యంత పేదరికంతో నిరక్షరాస్యతతో అనారోగ్యాలతో అభివృద్ధి లేక అనాగరికంగా జీవిస్తున్నారు. మావోయిస్టుల ప్రవేశంతో ఆ ప్రాంతం అభివృద్ధి అయ్యే కంటే ఆటంకాలే అధికమయ్యాయి. ఎవరో కొంతమంది మావోయిస్టుల్లో చేరి కొంత చైతన్యం అయినా అత్యధికులు భయంతోనో ప్ర భుత్వ సహాయం పొందటం కొరకో బిజెపికి అలుకూలురు గా మారారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో దండకారణ్యంలో ఉన్న అనేక నియోజకవర్గాలలో బిజెపి గెలవటాన్ని బట్టి దీన్ని మనం అర్థం చేసుకోవచ్చు. ఎవరు గెలిచినా ఎవరు ఓడినా ఆదివాసుల జీవితాలలో పెద్ద మార్పు లేదు. పైగా ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు అన్నీ కూడా వారి జీవితాన్ని మరింత దుర్భరం చేస్తున్నవి. ఈ పరిస్థితిని గమనించి పౌర సమాజంలో ఉన్న మే ధావులు, సామాజిక ఉద్యమకారులు, పౌర హక్కుల నా యకులు, కవులు, రచయితలు ప్రభుత్వానికి మావోయిస్టు నాయకత్వానికి మధ్యవర్తిత్వం




వహించి ఈపరిస్థితి మా ర్చాలని ప్రయత్నం చేస్తున్నారు. అందుకు జస్టిస్ చంద్ర కుమార్ నాయకత్వాన్ని ఒక పీస్ కమిటీ కూడా ఏర్పాటు చేశారు. మావోయిస్టులు స్పందించి తాము కాల్పులు విరమణ చేస్తామని అవసరమైతే ఆయుధాలు విసర్జన పై కూ డా చర్చిస్తామని ప్రకటించడం చాలా ప్రాధాన్యత కలిగిన అంశం. కేంద్ర ప్రభుత్వం ఈ అవకాశాన్ని అంది పుచ్చుకొని మావోయిస్టుతో గౌరవప్రదమైన చర్చలు చేసి వారిని ప్రజాతంత్ర ఉద్యమంలోకి రావడానికి అవకాశం కల్పిస్తే బాగుండేది. కానీ కేంద్ర ప్రభుత్వం మొండిగా ఉంది. ఈ సందర్భంగా నేను మావోయిస్టులను ప్రభుత్వం చర్చలకు పిలవాలని అదేవిధంగా మావోయిస్టులు సాయు ధ పోరాటాన్ని విసర్జించి ఎన్నికల్లో పాల్గొనాలని వీడియోలలో మాట్లాడుతూ చెప్పాను. పత్రికల్లో వ్యాసాలు రాశా ను. సోషల్ మీడియాలో కూడా చర్చల్లో పాల్గొన్నాను. ఎ న్నికల్లో పాల్గొనమని నేను మావోయిస్టులు అడిగినందుకు చాలా మంది నాపై విమర్శలు చేస్తున్నారు. నన్ను విమర్శించే వారు ఎన్నికల గురించి మారక్స్, ఎంగేల్స్, లెనిన్, మావో తదితర మార్చిస్టు మహోపాధ్యాయులు ఏం చెప్పా రో ఒకసారి పరిశీలిద్దాం. 1848లో జర్మనీ చక్రవర్తి ఎన్నికల్లో కార్మిక వర్గం పాల్గొనలా? వద్దా? అన్న సమస్య ఎదురైనప్పుడు, భూస్వామ్య ప్రతినిధులు ఓడించటానికి బూ ర్జువా ప్రతినిధులకే ఓటు వేయాలంటాడు మార్క్స్. 1850 లో కమ్యూనిస్టు లీగ్ ఆమోదించిన పత్రాన్ని చూద్దాం. -21 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు ఉండాలి. -ఎన్నికైన పార్లమెంటు సభ్యులకు వేతనాలు ఇవ్వాలి. -కార్మిక వర్గం ఖచ్చితంగా ఎన్నికల బరిలోకి దిగాల్సిందే అని ఆ పత్రం పేర్కొన్నది. -ఎన్నికలను బహిష్కరించమని చెప్పటం అంటే బుర్జువా రాజకీయ పార్టీల కౌగిలిలోకి కార్మిక వర్గాన్ని పంపటమే అంటారు . అన్ని దేశాలలో కార్మిక వర్గ పార్టీలు ఏర్పడుతున్నాయి. ఎన్నికల వ్యవస్థలు వస్తున్నాయి.గెలిచినా ఓడినా అన్ని స్థానాల్లో కార్మిక వర్గం పోటీ చేయాలి అంటారు. చైనా విప్లవం 1921 ల ప్రారంభమై 1949 వరకు జరిగింది. వేలాదిమంది శత్రు సైన్యం తో చనిపోవడం జరిగింది .అనారోగ్యాలతో ప్రాణాలు కో ల్పోవడటం జరిగింది. లాంగ్ మార్చ్ జరుగుతున్న సందర్భంగా మావోను అమెరికా జర్నలిస్టు ఎడ్గార్ స్నో 'ఇన్ని ప్రాణాలు కోల్పోకుండా విప్లవం సాధ్యం కాదా' అని మా వోని అడుగుతాడు. అప్పుడు మావో 'మీ దేశం, బ్రిటన్, ఫ్రాన్స్ ,ఇటలీ తదితర యూరప్ దేశాల్లో ఉన్నట్టుగా మాకు కూడా ఎన్నికలు ఉన్నట్లయితే ఇంత రక్తపాతం జరగాల్సిన అవసరం ఏముండేది. ఇన్ని ప్రాణాలు పోవాల్సిన అవస రం ఏముండేది'. దేశంలో ఎన్నికల వ్యవస్థ లేనందుకు ఈ పరిస్థితి నెట్టబడ్డామని 'ఎడ్గార్ స్నోతో చెప్పింది 'చైనాపై అరుణతార 'అనే పుస్తకంలో ఎడ్గార్ స్నో యే రాసింది గమనించవచ్చు. మార్చిస్టు మహోపాధ్యాయులంతా ఎన్నికల్లో పాల్గొంటాన్ని వ్యతిరేకించలేదు పైగా పాల్గొనాలని చెప్పారుప్రస్తుత పరిస్థితులలో నాకు మారక్స్,ఎంగిల్స్, లెనిన్, మావో చెప్పింది రైట్ అనిపిస్తుంది .మీకు తప్పనిపించవచ్చు .వాస్తవాలు కూడా నేను విధంగానే ఉన్నాయి కదా ?ఇప్పుడు మావోయిస్టులు మేము బూర్జువా ప్రభుత్వాలతో చర్చిస్తాము అని అంటున్నారంటే దాని నుండి మనం ఏమి నేర్చుకోవాలి ?మావోయిస్టులు భయపడి, ప్రాణాలు రక్షించుకోవటానికి శాంతి చర్చలు కావాలనుకుంటున్నారా? రాజ్యాధికారం కావాలని బయలుదేరిన వాళ్లు అనివార్యంగా వెనక్కి ఎందుకు రావాల్సి వస్తుంది?. అదే కదా మనం ఆలోచించాల్సింది . ఎన్నికల్లో కూడా మనం ఎలా గెలవాలని మనం ఆలోచించాలి కదా !.ప్రజలందరూ ఎన్నికలను ఎందుకు ఆమోదిస్తున్నారు ?అర్థం చేసుకోవాలి కదా !?.ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉంటే ఎలా? మారిన ప్రపంచాన్ని అర్థం చేసుకొని మనం మారకపోతే ఎలా? నేపాల్ అనుభవాలు, శ్రీలంక అనుభవాలు, లాటిన్ అమెరికా దేశాల అనుభవాలు ఏం చెప్తున్నాయో మనం నేర్చుకోవటానికి సి ద్ధంగా లేకపోతే ఎలా? మావోయిస్టులను నేను పిరికివాళ్లనుకోవడం లేదు. త్యాగమూర్తులుగానే భావిస్తా. అంతకైతే వాళ్ళ ఆలోచన విధానంలో తప్పు ఉంది. అది వాళ్ళు కూడా గుర్తిస్తున్నారు. అలా గుర్తించడం తప్పా? మత మూఢస్తులలాగా మా బైబిల్ ఇలా చెప్పింది ,మా ఖురాన్ ఇలా చెప్పింది , భగవద్గీత ఇలా చెప్పలేదు అంటూ సనాతన వాదులులాగా ఉండాలని మీరు భావిస్తున్నారా? మార్క్సిజం అంటే నిరంతరం మార్పులకు అనుగుణంగా మార్పు చెందే సైన్స్. జడ పదార్థం కాదు. మేం పట్టిన కుందేటికి మూడే కాళ్లన్నట్టుగా ఉండకూడదు. రాచరికము, నియంతృత్వం, ప్యాసిజం ఉన్నప్పుడు, ఎన్నికలు లేనప్పుడు, సాయుధ పోరాటం అనివార్యమైన ఏకైక మార్గం. అప్పుడు ఇంకా ఏమి ఆలోచించినా తప్పవుద్ది. ప్రజలూ నివార్యమైందిగా భావిస్తారు. ఇప్పుడు ప్రజలకు ఎన్నికల నే ప్రత్యామ్నాయంగా కనబడుతుంది. అది ఫలితం ఇవ్వని రోజున వారంతట వారే తగు నిర్ణయాలు తీసుకుంటారనే విశ్వాసం మనకు ఉండాలి.అది కోల్పోయినప్పుడే ఇలాంటి ఆలోచనలు మనకు వస్తాయి. ఎన్నికలు లేనప్పుడు ఎన్నికలు కావాలని పోరాటం చేయడం కూడా విప్లవమే. అందుకే మారక్స్, ఎంగిల్స్, లెనిన్, మావోలు ఎన్నికల ప్రాధాన్యతను గుర్తించి వాటిని ఎలా ఉపయోగించుకోవాలో చెప్పారు. రాజ్యాధికార సాధనకి ఏకైక మార్గం సా యుధ పోరాటమే అనుకుంటే అది ఎప్పుడైనా చేయొచ్చు అనుకుంటే మరి మార్క్, ఎంగిల్స్ లే మరో ఇద్దరినో ము గ్గుర్నో జత చేసుకొని, ఒక దళంగా ఏర్పడి సాయిధ పోరాటం చేయాల్సి ఉండేనా? అలా చేయనందుకు వాళ్ళు పిరికి వాళ్ళా? లేదా రిజినిస్టులా? తుపాకీ పట్టిన వాడే విప్లవకారుడు, తుపాకీ పట్టటమే కాదు.. వర్గ శత్రువు కంఠా న్ని తెగగోసి, ఆ రక్తంతో చేయి ముంచి 'మావో జిందాబా ద్', 'విప్లవం వర్ధిల్లాలి'అని రాసిన వాళ్ళే విప్లవకారులు అ న్న రోజులు లేవా? అవన్నీ మార్చుకుంటూ రాలేదా? ఇ ప్పుడు వాళ్లు మారడాన్ని ఆహ్వానిద్దాం. అందుకే కేంద్ర ప్ర భుత్వం మావోయిస్టుతో చర్చలు జరిపి మావోయిస్టులని బ యటికి రావడానికి తోడ్పడాలని కోరుకుందాం. ఇది జరుగుతే, ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా పేరున్న మన భారత దేశ ప్రజాస్వామ్యాని మరింత ప్రతిష్ట పెరుగుతుంది. ప్రజాస్వామ్యం మరింతగా పటిష్టపడుతుంది. మావోయిస్టులు బయటకు వచ్చిన తర్వాత, వారు ఎన్నికల్లో పాల్గొని శ్రీలంక, నేపాల్, లాటిన్ అమెరికా దేశాల లాగా వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహిస్తారని ఆశిద్దాం.

# బీసీసీఐకి ఊహించని షాక్!

# స్పోర్ట్స్ న్యూస్

## రోబో డాగ్‌తో సునిల్ గావస్కర్



భారత క్రికెట్ నియంత్రణ మండలి కి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఐపీఎల్-2025 సందర్భంగా బోర్డు తీసుకున్న ఓ నిర్ణయం వివాదానికి దారి తీసింది. ఈ క్రమంలో బీసీసీఐకి ఢిల్లీ హైకోర్టు నుంచి నోటీసులు వచ్చాయి. అసలు ఏం జరిగిందంటే.. క్యాష్ రిచ్ లీగ్‌తో ప్రతి ఏటా ఏదో ఒక కొత్త హంగుతో నిర్వాహకులు అభిమానులను ఆకర్షిస్తున్న విషయం తెలిసిందే. తొలుత అంపైర్ క్యామ్.. తర్వాత స్పైడర్ క్యామ్.. తాజాగా రోబో కుక్క.. ఐపీఎల్ బ్రాడ్‌కాస్టర్ల టీమ్‌లో చేరిపోయాయి.

నడుస్తుంది.. పరిగెడుతుంది.. ఎగురుతుంది..

ఏ?ప్రిల్ 13న ఢిల్లీ క్యాపిటల్స్- ముంబై ఇండియన్స్ మ్యాచ్ సందర్భంగా ఈ రొబోటిక్ డాగ్‌ను నిర్వాహకులు పరిచయం చేశారు. "ఐపీఎల్ కుటుంబంలో కొత్త మెంబర్. ఇది నడుస్తుంది.. పరిగెడుతుంది.. ఎగురుతుంది.. అంతేకాదు మనస్ఫూర్తిగా నవ్వుతుంది కూడా! మా ప్రచార కుటుంబంలోని కొత్త మెంబర్‌కు స్వాగతం పలకండి" అంటూ ఓ వీడియోను షేర్ చేశారు. ఇక రిమోట్‌తో ఆపరేట్ చేసే ఈ రోబో కుక్కకు ఏప్రిల్ 20న 'చంపక్'గా నామకరణం చేశారు. ముంబై ఇండియన్స్- చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్ సందర్భంగా ఈ విషయాన్ని నిర్వాహకులు వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో రోబో డాగ్‌కు తాము ఎంచుకున్న పేర్లలో ఎక్కువ మంది చంపక్‌కే ఓటు వేశారని.. అందుకే దానికి ఆ పేరు పెట్టామని వెల్లడించారు.

'చంపక్' పేరిట పిల్లల కోసం మ్యాగజీన్

అయితే, 'చంపక్' విషయంలో ఢిల్లీ ప్రెస్ పత్రా ప్రకాశన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. 1968 నుంచి తాము 'చంపక్' పేరిట పిల్లల కోసం మ్యాగజీన్ ప్రచురిస్తున్నామని.. అయితే, తమ అనుమతి లేకుండానే తమ ట్రేడ్‌మార్క్ వాడుకున్నారని కోర్టుకు విన్నవించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ఈ విషయంపై వివరణ ఇవ్వాల్సిందిగా బుధవారం బీసీసీఐకి నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా సమాధానంతో తమ ముందుకు రావాలని బోర్డును ఆదేశించింది. తదుపరి విచారణను జూలై 9కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.

అనుమతి లేకుండా కాగా తమ ట్రేడ్‌మార్క్‌ను ఉపయోగించుకోకుండా బీసీసీఐకి ఆదేశాలు జారీ చేయాలని కక్షిదారు కోరగా.. న్యాయస్థానం మాత్రం ఈ అంశంలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. ఈ విషయం గురించి పబ్లిషర్ తరఫు న్యాయవాది అమిత్ గుప్తా మాట్లాడుతూ.. రొబోటిక్ డాగ్‌కు చంపక్ అనే పేరును పెట్టడం ట్రేడ్‌మార్క్ వివాదానికి తీసింది. అంతేకాదు సుప్రసిద్ధ బ్రాండ్‌ను.. అనుమతి లేకుండా అదీ వాణిజ్యపరంగా వాడుకోవడం నిబంధనలు ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా చంపక్‌కు ఉన్న పేరును ఇలా తమ వినోద వ్యాపారం కోసం వాడుకోవడం ఎంతమాత్రంసరికాదని పేర్కొన్నారు. ఇక బీసీసీఐ తరఫున న్యాయవాది జై సాయి దీపక్ స్పందిస్తూ.. చంపక్ అనేది ఒక పువ్వు పేరని.. టీవీ సిరీస్‌లోని క్యారెక్టర్‌గా అభిమానులు చంపక్‌ను చూస్తున్నారని పేర్కొన్నారు. అంతేతప్ప మ్యాగజీన్ నుంచి తాము ఎలాంటి పేరును తీసుకోలేదని వెల్లడించారు.



## ఆసియా తొలి ప్లేయర్‌గా రికార్డు.. చరిత్ర పుటల్లోకి అతడి పేరు!

బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ మెహదీ హసన్ మిరాజ్ చరిత్రపుటల్లోకెక్కాడు. ఆసియాలో ఇంత వరకు ఏ క్రికెటర్‌కు సాధ్యం కాని ఘనత సాధించాడు. టెస్టు మ్యాచ్‌లో ఒకే రోజు శతకం బాదడంతో పాటు ఐదు వికెట్లు తీసిన తొలి క్రికెటర్‌గా నిలిచాడు. జింబాబ్వేతో రెండో టెస్టు సందర్భంగా మెహదీ హసన్ మిరాజ్ ఈ ఫీట్ నమోదు చేశాడు.

కాగా రెండు టెస్టుల సిరీస్ ఆడేందుకు జింబాబ్వే జట్టు బంగ్లాదేశ్ పర్యటన కు వచ్చిన విషయం తెలిసిందే.

అయితే, అనూహ్య రీతిలో తొలి టెస్టులో బంగ్లాదేశ్ జింబాబ్వే చేతిలో పరాజయం పాలైంది.

### ఆల్‌రౌండ్ ప్రదర్శనతో

అయితే, చట్టోగ్రామ్ వేదికగా రెండో టెస్టు లో మాత్రం ఆతిథ్య జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. మూడు రోజుల్లోనే ముగిసిన పోరులో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ 106 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఫలితంగా రెండు మ్యాచ్‌ల సిరీస్ 1%-%1తో సమంగా ముగిసింది. ఆల్‌రౌండర్ మెహదీ హసన్ మిరాజ్ (162 బంతులలో 104బీ 11 ఫోర్లు, 1 సిక్స్‌బీ 5/32) బ్యాటింగ్‌లో సెంచరీ బాదడంతో పాటు... జింబాబ్వే రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి విజయంలో కీలకపాత్ర పోషించాడు.

### మెహదీ హసన్ దూకుడు

గత టెస్టులో బంగ్లాదేశ్‌ను ఓడించి నాలుగేళ్ల తర్వాత ఈ ఫార్మాట్‌లో తొలి విజయం ఖాతాలో వేసుకున్న జింబాబ్వే దాన్ని కొనసాగించడంలో విఫలమైంది.

ఓవర్‌నైట్ స్కోరు 291/7తో బుధవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన బంగ్లాదేశ్... చివరకు 129.2 ఓవర్లలో 444 పరుగులకు ఆలౌటైంది. లోయర్ ఆర్డర్ సహకారంతో మెహదీ హసన్ మిరాజ్ శతకంతో చెలరేగిపోయాడు.

చివర్లో అతడికి తైజుల్ ఇస్లామ్ (20), తన్జీమ్ హసన్ (80 బంతుల్లో 41బీ 2 ఫోర్లు, 1 సిక్స్) సహకరించారు. మెహదీ హసన్ దూకుడుతో ఆతిథ్య జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 217 పరుగుల ఆధిక్యం లభించింది. జింబాబ్వే బౌలర్లలో విన్సెంట్ మసెకెసా 5 వికెట్లతో ఆకట్టుకున్నాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే 46.2 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌటైంది.

**జింబాబ్వే ఓపెనర్ బెన్ కరన్ (103 బంతుల్లో 46బీ 5 ఫోర్లు) టాప్ స్కోరర్ కాగా...**

కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ (25), వెల్లింగ్టన్ మసకద్జ (10) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో కదంతొక్కిన మెహదీ హసన్ మిరాజ్... బంతితోనూ విజృంభించి 5 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. ఇతరుల్లో తైజుల్ ఇస్లామ్ 3 వికెట్లు తీశాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో దుమ్మురేపిన మిరాజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు దక్కాయి.

### టెస్టుల్లో 2068 రన్స్, 205 వికెట్లు

కాగా ఖుల్నాకు చెందిన మెహదీ హసన్ మిరాజ్ బౌలింగ్ ఆల్‌రౌండర్. కుడిచేతి వాటం బ్యాటర్ అయిన అతడు రైటార్మ్ ఆఫ్‌బ్రేక్ స్పిన్నర్. 2016లో బంగ్లాదేశ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన మెహదీ హసన్ మిరాజ్..

ఇప్పటి వరకు 53 టెస్టులు, 105 వన్డేలు, 29 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 2068 పరుగులు చేయడంతో పాటు 205 వికెట్లు తీశాడు.

అదే విధంగా.. వన్డేల్లో 1617 పరుగులు సహా 110 వికెట్లు.. టీ20లలో 354 పరుగులు సహా 14 వికెట్లు మెహదీ హసన్ మిరాజ్ తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్టుల్లో రెండు, వన్డేల్లో రెండు శతకాలు సాధించాడు.

## వాళ్లిద్దరు అద్భుతం.. అతడు గొప్ప ఫీల్డర్.. కానీ అక్కడే వెనుకబడ్డాం: ధోని

ఐపీఎల్-2025 లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రయాణం ముగిసిపోయింది. పంజాబ్ కింగ్స్‌తో బుధవారం నాటి మ్యాచ్‌లో ఓడిన తర్వాత ధోని సేన అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో ఓటమి అనంతరం కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని తీవ్ర విచారం వ్యక్తం చేశాడు.పంజాబ్‌తో మ్యాచ్‌లో తమ బ్యాటర్లు మెరుగ్గానే ఆడారని.. అయితే, కనీసం ఇంకో 15 పరుగులు చేసి ఉంటే ఫలితం వేరేలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు.. "ఈరోజు తొలిసారి మా బ్యాటర్లు స్కోరు బోర్డుపై మెరుగైన సంఖ్యను ఉంచారు. కానీ ఇలాంటి పిచ్‌పై ఇది సరిపోదు.

ఆఖరి నాలుగు బంతులు వృథా చేశాం

మా వాళ్లు ఇంకాస్త మెరుగ్గా ఆడితే బాగుండేది. అదే విధంగా మేము కీలక సమయాల్లో కీలక క్యాచ్‌లు జారవిడవడం కూడా ప్రభావం చూపింది.ఏదేమైనా ఈరోజు బ్రెవిస్, సామ్ అద్భుతంగా ఆడి విలువైన భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే, మేము దురదృష్టవశాత్తూ ఆలౌట్ అయ్యాము. ఆఖరి నాలుగు బంతులు వృథా చేశాం. అంతకంటే ముందు మా వాళ్లు నలుగురు అవుట్ అయ్యారు.

అతడొక పోరాట యోధుడు

ఇలాంటి కీలక పోరులో ఒక్క బంతి ఆడటం కూడా మ్యాచ్‌ను మలుపు తిప్పుతుంది" అని ధోని పేర్కొన్నాడు. ఇక పంజాబ్‌తో మ్యాచ్‌లో అద్భుత అర్ధ శతకంతో మెరిసిన సామ్ కరన్ గురించి ప్రస్తావిస్తూ.. "అతడొక పోరాట యోధుడు. తనకు అవకాశం దొరికినప్పుడల్లా కచ్చితంగా రాణిస్తాడు. అయితే, దురదృష్టవశాత్తూ పిచ్ దృష్ట్యా అతడికి ఎక్కువగా ఛాన్సులు ఇవ్వలేకపోయాం. కానీ ఈరోజు మా సొంతమైదానంలో టోర్నీలోనే అత్యుత్తమ వికెట్ మీద ఆడి తానేంటో నిరూపించుకున్నాడు.

అతడొక అద్భుతమైన ఫీల్డర్ కూడా

మేము ఇంకొక్క పదిహేను పరుగులు చేసి ఉంటే బాగుండేది" అని ధోని అన్నాడు. అదే విధంగా అద్భుత ఫీల్డింగ్ నైపుణ్యాలు కనబరిచిన డెవాల్డ్ బ్రెవిస్ గురించి మాట్లాడుతూ.. "మిడిలార్డర్‌లో తను మొమెంటమ్ తీసుకువచ్చాడు. చిన్న అవకాశం దొరికినా బంతిని బౌండరీకి తరలించాలని చూస్తాడు. అంతేకాదు.. అతడొక అద్భుతమైన ఫీల్డర్ కూడా. జట్టులో సరికొత్త ఉత్సాహం నింపుతున్నాడు. అతడి ఆట పట్ల సంతృప్తిగా ఉన్నాము. భవిష్యత్తులో అతడొక విలువైన ఆస్తిగా మారతాడు" అని ధోని ఈ సౌతాఫ్రికా యువ బ్యాటర్‌పై ప్రశంసలు కురిపించాడు.



## ముంబై ఇండియన్స్ కీలక ప్రకటన.. ఐపీఎల్ మొత్తానికి అతడు దూరం



రాజస్తాన్ రాయల్స్‌తో గురువారం నాటి మ్యాచ్‌కు ముందు ముంబై ఇండియన్స్ కీలక ప్రకటన చేసింది. తమ యువ స్పిన్నర్ విఘ్నేశ్ పుతూర్ ఐపీఎల్-2025 లో మిగిలిన మొత్తం మ్యాచ్‌లకు దూరమైనట్లు తెలిపింది. అతడి స్థానంలో రఘు శర్మ ను జట్టులోకి తీసుకున్నట్లు వెల్లడించింది.

చెన్నైతో మ్యాచ్‌లో అరంగేట్రం


కాగా ఐపీఎల్ తాజా ఎడిషన్ మార్చి 22న ప్రారంభం కాగా.. ఆ మరుసటి రోజు ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్ ఆడింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్ సందర్భంగా కేరళకు చెందిన విఘ్నేశ్ పుతూర్ ముంబై తరఫున అరంగేట్రం చేశాడు.

రుతురాజ్ గైక్వాడ్‌తో పాటు శివం దూబే, దీపక్ హుడా వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌లో ముంబై ఓడినా 24 ఏళ్ల ఈ లెఫ్టార్మ్ రిస్ట్ స్పిన్నర్ మాత్రం తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత మరో నాలుగు మ్యాచ్‌లు ఆడిన విఘ్నేశ్ పుతూర్ మొత్తంగా ఆరు వికెట్లు పడగొట్టాడు.

గాయం కారణంగా దూరం

అయితే, ఇటీవల విఘ్నేశ్ గాయపడ్డాడు. అతడి రెండు కాళ్ల ఎముకల్లోనూ నొప్పి రావడంతో ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ క్రమంలో అతడి స్థానంలో లెగ్ స్పిన్నర్ రఘు శర్మను తీసుకుంది.

ఇక మ్యాచ్‌లకు దూరంగా ఉన్నప్పటికీ విఘ్నేశ్ పుతూర్ మాత్రం జట్టుతో కలిసి ప్రయాణం చేయనున్నాడు. ముంబై ఇండియన్స్ వైద్య బృందం పర్యవేక్షణలో అతడు చికిత్స తీసుకుంటాడని ఫ్రాంఛైజీ తమ ప్రకటనలో వెల్లడించింది.



### రఘు శర్మ ధర రూ. 30 లక్షలు

కాగా ముంబై నెట్ బౌలర్లలో ఒకడైన రఘు శర్మ కనీస ధర రూ. 30 లక్షలతో విఘ్నేశ్ పుతూర్ స్థానాన్ని భర్తీ చేశాడు. 32 ఏళ్ల రఘు దేశవాళీ క్రికెట్‌లో పంజాబ్, పుదుచ్చేరి జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటికి 11 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లలో 57 వికెట్లు తీసిన రఘు శర్మ.. లిస్ట్-ఎ క్రికెట్‌లో తొమ్మిది మ్యాచ్‌లలో 14 వికెట్లు.. మూడు టీ20లలో మూడు వికెట్లు పడగొట్టాడు.

ఇదిలా ఉంటే.. ఈ సీజన్‌ను పరాజయాలతో ఆరంభించిన ముంబై ఇండియన్స్... ఆ తర్వాత అనూహ్య రీతిలో పుంజుకుంది. వరుసగా గత ఐదు మ్యాచ్‌లు గెలిచి సత్తా చాటిన హార్దిక్ సేన.. ఇప్పటికి పది మ్యాచ్‌లు పూర్తి చేసుకుని మొత్తం ఆరు విజయాలు సాధించింది. తద్వారా పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది.

## రూ. 10 కోట్లు ఇచ్చి.. బెంచ్ మీద కూర్చోబెడతారా?.. అతడిని ఎందుకు కొన్నారు?

ఐపీఎల్-2025 లో చెన్నై సూపర్ కింగ్స్‌కు చేదు అనుభవమే మిగిలింది. ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు.. ఈసారి మాత్రం దారుణ వైఫల్యంతో విమర్శలు మూటగట్టుకుంది. తాజాగా బుధవారం నాటి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ చేతి లో ఓడి ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సీఎస్‌కే నాయకత్వ బృంద తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో స్వీయ తప్పిదంతో ఓటమిని కొని తెచ్చుకున్నారని విమర్శించాడు. ముఖ్యంగా రవిచంద్రన్ అశ్విన్‌ను ఆడించకుండా తప్పు చేశారని భజ్జీ పేర్కొన్నాడు.

రూ. 10 కోట్లు ఇచ్చి.. బెంచ్ మీద కూర్చోబెడతారా?

"పరిస్థితులకు తగ్గట్లుగా చెన్నై తమ జట్టును ఎంపిక చేసిందని ఎంతమాత్రమూ అనిపించలేదు. నూర్ అహ్మద్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా.. ఈ ముగ్గురిని కలిపి గనుక ఈ మ్యాచ్‌లో ఆడిస్తే సీఎస్‌కే కచ్చితంగా మ్యాచ్ గెలిచేది. రూ. 10 కోట్లు పెట్టి అశ్విన్‌ను కొని.. అతడిని బెంచ్‌కే పరిమితం చేస్తున్నారు. ఈమాత్రం దానికి అంత ధర పెట్టాల్సిన అవసరం ఏమిటి?.. అతడిని ఎందుకు పక్కన పెడుతున్నారో నాకైతే అర్థం కావడం లేదు. బహుశా ఎవరితోనైనా అతడు గొడవపడ్డాడేమో!" అని హర్భజన్ సింగ్ హిందుస్తాన్ టైమ్స్‌తో పేర్కొన్నాడు.

రూ. 9.75 కోట్లకు కొనుగోలు

కాగా గతేడాది రాజస్తాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహించిన అశ్విన్.. ఈ ఏడాది తన సొంతగూటికి తిరిగి వచ్చేశాడు. ఐపీఎల్-2025 మెగా వేలంలో ఈ దిగ్గజ స్పిన్నర్‌ను సీఎస్‌కే రూ. 9.75 కోట్లకు కొనుగోలు చేసింది.

అయితే, అశూ సేవలను మాత్రం సీఎస్‌కే ఎక్కువగా ఉపయోగించుకోవడం లేదు. ఇప్పటి వరకు జట్టు పది మ్యాచ్‌లు ఆడగా ఇందులో మూడింటిలో అతడిని పక్కనపెట్టారు. ఇక ఈ సీజన్‌లో ఇప్పటి వరకు అశూ ఆడిన ఏడు మ్యాచ్‌లలో కలిపి ఐదు వికెట్లు తీయగలిగాడు.

చహల్ హ్యాట్రిక్

ఇక పంజాబ్‌తో మ్యాచ్ విషయానికొస్తే.. సొంత మైదానం చెపాక్‌లో టాస్ ఓడిన చెన్నై తొలుత బ్యాటింగ్ చేసింది. 19.2 ఓవర్లలో 190 పరుగులు చేసి ఆలౌట్ అయింది. పంజాబ్ యువ స్పిన్నర్ హ్యాట్రిక్ వికెట్లు తీయడంతో పాటు మొత్తంగా నాలుగు వికెట్లతో మెరిసి చెన్నై బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు.



మరో స్పిన్నర్ హర్?ప్రీత్ బ్రార్ ఒక వికెట్ తీయగా.. పేసర్లలో అర్ష్‌దీప్ సింగ్, మార్కో యాన్సెన్ తలా రెండు, అజ్మతుల్లా ఒమర్జాయ్ ఒక వికెట్ దక్కించుకున్నారు.

ఇక చెన్నై విధించిన లక్ష్యాన్ని పంజాబ్ 19.4 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టపోయి ఛేదించింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (36 బంతుల్లో 54), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (41 బంతుల్లో 72) అర్ధ శతకాలతో రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. చెన్నై బౌలర్లలో స్పిన్నర్లు రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్ ఒక్కో వికెట్ తీయగా.. పేసర్లు మతీశ పతిరణ, ఖలీల్ అహ్మద్ రెండేసి వికెట్లు కూల్చారు.

# సినిమా చిత్రం



## రజనీ, కమల్‌లా చిరు ఎందుకు చేయడం లేదు!


సీనియర్ హీరోలు చాలా వరకు తమదైన మార్కు సినిమాలతో బాక్సీఫీస్‌ని దుమ్ముదులిపేస్తున్నారు. రికార్డు స్థాయి వసూళ్లతో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. గత కొంత కాలంగా వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొంటూ అభిమానుల్ని షాక్‌కు గురి చేస్తూ వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ %-%జైలర్%-% మూవీతతో బాక్సాఫీస్‌ని షేక్ చేసిన విషయం తెలిసిందే. హిట్టు కొడితే చాలు అని చేసిన %-%జైలర్%-% రజనీకి తిరుగులేని విజయాన్ని అందించి కొత్తదారి చూపించింది. సన్ పిక్చర్స్ నిర్మాణంలో నెల్సన్ తెరకెక్కించారు. ఎలాంటి అంచనాలు లేకుండా తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైన ఈ మూవీ రజనీ కెరీర్‌లోనే రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. రజనీ మేనిరిజమ్స్, రజనీ మార్కు మెరుపులతో రూపొందిన ఈ సినిమా రికార్డు స్థాయిలో బాక్సాఫీస్ వద్ద రూ.650 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించింది. అదే ఊపుతో రజనీ చేసిన %-%వేట్టయాన్%-% ఆ స్థాయిలో ఆకట్టుకోలేకపోయినా వసూళ్ల పరంగా కూడా - జైలర్%-%ని అధిగమించలేకపోయింది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి లోకేష్ కనగరాజ్ %-%కూలీ%-%, నెల్సన్ - జైలర్ 2%-% చిత్రాలపై పడింది. ఈ రెండు సినిమాలపై భారీ క్రేజ్ ఏర్పడింది. రెండింటిలోనూ రజనీ తన ఏజ్‌కు తగ్గ క్యారెక్టర్‌లో పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఏజ్‌కి తగ్గ కథలని, పాత్రలని ఎంచుకుంటూ రజనీ తన మార్కు స్టైల్‌తో బ్లాక్ బస్టర్లని దక్కించుకుంటున్నాడు. ఇదే ఫార్ములాని కమల్ హాసన్ కూడా ఫాలో అవుతున్నాడు. కమల్ హాసన్ విశ్వరూపం 2 తరువాత ఒక్క హిట్‌ని అందుకోలేకపోయారు. రెగ్యులర్ హీరో పాత్రల్లో నటిస్తూ చేసిన సినిమాలేవీ ఆడకపోవడంతో కొత్తగా ట్రై చేయాలని నిర్ణయిం చుకున్నారు. అప్పుడే తన ఏజ్‌కు తగ్గ పాత్రలతో ప్రేక్షకుల ముందుకు రావాలనుకున్నారు. అలా నిర్ణయించుకుని చేసిన సినిమా %-%విక్రమ్%-%. ఏడుపదుల వయసులో తన వయసుకు తగ్గ పాత్రలో కమల్ చేసిన ఈ మూవీ రికార్డు స్థాయి విజయాన్ని అందించి కమల్ కు సరికొత్త ఉత్సాహాన్ని అందించింది. విక్రమ్ అందించిన ఉత్సాహంతో కమల్ ఇప్పుడు శింబుతో కలిసి %-%థగ్ లైఫ్ చేస్తున్నాడు. చిరు కూడా ఇదే ఫార్ములాని ఫాలో అయిపోయి సరికొత్త యాక్షన్ డ్రామాలకు తెరలేపాలని ఫ్యాన్స్‌తో పాటు సినీ లవర్స్ చాలా కాలంగా కోరు కుంటున్నారు. కానీ చిరు మాత్రం ఇప్పటికీ తన ఏజ్‌కు తగ్గ పాత్రలు చేయకుండా నేలవిడిచి సాము చేస్తున్నారు. ఇప్పటికైనా కమల్, రజనీలని ఫాలో అయితే కెరీర్ మరింత ఊపందుకుంటుందని, మరిన్ని కొత్త కథలు తెరపైకొస్తాయని ఇండస్ట్రీ వర్గాలు, సినీ లవర్స్ ఫీలవుతున్నారు. మరి చిరు అటు వైపుగా అడుగులు వేస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిందే. ప్రస్తుతం చిరు %-%విశ్వంభర%-%లో నటిస్తున్నారు.

## ఆసక్తి పెంచుతున్న బకాసుర రెస్టారెంట్




టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ ప్రవీణ్ త్వరలోనే హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. బకాసుర రెస్టారెంట్ పేరుతో ఓ హంగర్ కామెడీ మూవీ చేస్తున్నాడు ప్రవీణ్. ఈ సినిమా ఫస్ట్ లుక్ ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో వైవా హర్ష టైటిల్ రోల్ పోషిస్తుండగా, షైనింగ్ ఫణి కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొన్నాళ్ల ముందట ప్రవీణ్ తర్వలోనే బకాసుర అనే పేరుతో రెస్టారెంట్ ను స్టార్ట్ చేయనున్నాడని వార్తలొచ్చిన విషయం తెలిసిందే. ఆల్రెడీ యాక్టర్ గా బిజీగా ఉన్న ప్రవీణ్ కు రెస్టారెంట్ ను స్టార్ట్ చేసి, దాని బాధ్యతలు తీసుకునేంత టైముందా అని అందరూ అనుకుంటున్న టైమ్ లో ఆ విషయంపై క్లారిటీ వచ్చేసింది. అయితే ప్రవీణ్ రెస్టారెంట్ స్టార్ట్ చేయడం లేదు. బకాసుర రెస్టారెంట్ అనే పేరుతో సినిమాను చేస్తున్నాడు. అందులో ప్రవీణ్ హీరోగా నటిస్తున్నాడనేది అసలు మ్యాటర్. తాజాగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. ఆ పోస్టర్ లో ప్రవీణ్ వంట చేస్తూ పెద్ద గెరిటతో కనిపించగా, పక్కన విచిత్ర ఆకారాల్లో వైవా హర్ష, షైనింగ్ ఫణి కనిపించి పోస్టర్ ను మరింత ఇంట్రెస్టింగ్ గా మార్చారు. అదే పోస్టర్ లో పాడుబడిన పాత బంగళా, మోడుబోయిన చెట్టు చూస్తుంటే సినిమాలో హర్రర్ ఎలిమెంట్స్ కూడా ఉన్నట్టు అర్థమవుతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగానే ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేయగా, ఆ లుక్ అందరినీ ఆకట్టుకుంటుంది. బకాసుర రెస్టారెంట్ సినిమాతో ప్రవీణ్ లోని కొత్త యాంగిల్ ను అందరూ చూస్తారని అందరూ చెప్పుకుంటున్నారు. హంగర్ కామెడీ అనే కొత్త కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా అన్ని వర్గాల ఆడియన్స్ ను ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ చెప్తోంది. బకాసుర రెస్టారెంట్ అనే సినిమాతో ఎస్‌జె శివ దర్శకుడిగా పరిచయం కానుండగా, ఈ సినిమాను ఎస్‌జె మూవీస్ బ్యానర్ లో లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి నిర్మిస్తున్నారు.

## మహాభారత్ వర్సెస్ మహాభారత్ తప్పదా?



మన ఇతిహాసాల నేపథ్యంలో ఇప్పటి వరకు ఎన్నో సినిమాలొచ్చాయి. అయితే - మహాభారత్ - ఇప్పటికీ ప్రత్యేకమే. దీన్ని మారుతున్న టెక్నాలజీని జోడించి హాలీవుడ్ స్థాయిలో తెరపైకి తీసుకురావాలని ప్రయత్నాలు మొదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కథతో ఓ భారీ కాన్వాస్‌పై సినిమా చేయాలని ఉందని, దీంతో మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలని యావత్ ప్రపంచాపికి తెలియజెప్పాలని ఉందని స్టార్ డైరెక్టర్ రాజమౌళి ఇప్పటికే ప్రకటించారు. అయితే దానికి ఇంకా సమయం ఉందని, అది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని కూడా వెల్లడించారు. అయితే జక్కన్న తరహాలోనే - మహాభారత్ - తనకు డ్రీమ్ ప్రాజెక్ట్ అని తాజాగా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్‌ఖాన్ ప్రకటించడం సరికొత్త చర్చకు తెరలేపింది. ఇటీవల ఓ మీడియాకు ప్రత్యేకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అమీర్‌ఖాన్ మహాభారత్ - ప్రాజెక్ట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. - మహాభారత్ - ను రూపొందించడం తన కళ అన్నారు. అంతే కాకుండా తనకున్న అతిపెద్ద ఆశయాల్లో ఇది కూడా ఒకటన్నారు. భారతీయ ఇతిహాసానికి ప్రాణం పోయాలన్నది తన కల అన్నారు. ఈ ఏడాది దీనికి సంబంధించిన పనులను ప్రారంభించాలనుకుంటున్నాను. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో మొత్తం కథని చూపించలేం. అందుకే దీన్ని సిరీస్‌లుగా రూపొందించాలని నిర్ణయించుకున్నాను. భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోనిఎంతో మంది దర్శకులు దీని కోసం పనిచేయనున్నారు. స్టోరీ రాసుకున్న తరువాత పాత్రలకు ఏ నటీనటులు సరిపోతారో చూసుకుని ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా? లేదా అనేది తరువాత ఆలోచిస్తాను - అన్నారు. దాదాపు రూ.1000 కోట్లతో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే అమీర్ - మహాభారత్ -కు టైమ్ పట్టేలా కనిపిస్తోంది. స్క్రిప్ట్ వర్క్ కోసమే సంవ త్సరాలు సమయం తీసుకోబోతున్నట్టుగా స్పష్టమవుతోంది. పురాణాలని తిరగేసి ఆ తరువాతే కథని సిద్ధం చేస్తారట. అయితే అమీర్ ఖాన్ - మహాభారత్ - యావత్ ఇండియన్స్ ని ఆకట్టుకునే స్థాయిలో ఉంటుందా? అన్నది ఇప్పుడు ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తోంది. రాజమౌళి అయితే బాగుంటుందని, బాలీవుడ్ వాళ్లకు పురాణాలని తెరకెక్కించడంలో అంత పట్టుఉండదని ఇటీవల వచ్చిన - ఆదిపురుష్%-%తో తేలిపోయిందని ఇన్ సైడ్ టాక్. అంతే కాకుండా అంతా రీసెర్చ్ చేసి అమీర్‌ఖాన్ - మహాభారత్ - ను మొదలు పెట్టే సమయానికిరాజమౌళి కూడా మొదలు పెట్టేస్తాడని, అప్పుడు రెండు మహాభారత్‌ల మధ్య పోటీ అనివార్యం అని ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తోంది. అంతే కాకుండా ఇటవల రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్‌ని స్క్రీన్‌ప్లే కోసం అమీర్ ఖాన్ కలిశారట. తరువాత ఎందుకో అంతగా ఆసక్తిని చూపించలేదట. దాంతో తను కూడా ఆసక్తి చూపించలేదని తెలిపారు. అయితే రాజమౌళి కూడా మహాభారత్ చేయాలనే ఆలోచనలో ఉన్నందునే అమీర్ మరోసారి విజయేంద్ర ప్రసాద్‌ని కలవడానికి ఇష్టపడలేదని ఇన్ సైడ్ టాక్. అమీర్ తను రూపొందించనున్న - మహాభారత్ - లో తనే కృష్ణుడిగా నటించనున్నాడట, అయితే జక్కన్న మహాభారత్‌లో మాత్రం అదే పాత్రని మహేష్ బాబుతో చేయించాలనుకుంటున్నారట.

## ఆషిష్ దేత్తడి ఫస్ట్ లుక్.. మాసీవ్ అండ్ ఇంట్రెస్టింగ్




సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ తమ(శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తున్న 60వ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. తమ వారసుడు ఆశిష్ హీరోగా అత్యంత భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. రౌడీ బాయ్స్ మూవీతో హీరోగా పరిచయమైన ఆశిష్ తరువాత %-%లవ్ మీ%-% పేరుతో హారర్ థ్రిల్లర్‌లో నటించడం, అది ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని మెప్పించలేకపోవడం తెలిసిందే. దీంతో కొంత విరామం తీసుకున్న ఆశిష్ సరికొత్త కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకోవాలనే ఉద్దేశ్యంతో కొత్త కథను ఎంచుకున్నాడు. వెర్సటైల్ క్యారెక్టర్లతో హీరోగా తనకంటూ ప్రత్యేతను చాటుకోవాలని తొలి సినిమా నుంచి ప్రయత్నాలు చేస్తున్న ఆశిష్ తాజాగా మన కల్చర్‌ని రిప్రజెంట్ చేసే కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ మూవీకి ఆదిత్య రావు గంగసాని దర్శకత్వం వహిస్తుండగా ఇందులో ఆశిష్ అత్యంత సహజత్వంతో సాగే స్ట్రీట్ డ్రమ్మర్‌గా నేటీవిటీకి చాలా దగ్గరగా ఉన్న క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. ఆశిష్ మూడవ ప్రాజెక్ట్‌గా తెరపైకి వస్తునక్న ఈ మూవీని దిల్ రాజు, శిరీష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. %కూశ్రీంశీ =ఘుం% - తక్కువ అంచనా వేయొద్దు.. నాని వన్ లైనర్స్ ఎవరికోసం..? విభిన్నమైన కథ, కథనాలతో ఆశిష్‌ని హీరోగా, నటుడిగా నిలబెట్టే రూటెడ్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్‌ని మేకర్స్ గురువారం విడుదల చేశారు. హీరో ఆశిష్ పుట్టిన రోజుని పురస్కరించుకుని ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్‌ని విడుదల చేశారు. ఈ చిత్రానికి %-%దేత్తడి%-% అనే టైటిల్‌ని ఫైనల్ చేశారు. ఇక ఫస్ట్ లుక్‌లో హీరో ఆశిష్ టైటిల్‌కు తగ్గట్టుగానే మాసీవ్ క్యారెక్టర్‌లో స్ట్రీట్ డ్రమ్మర్‌గా కనిపించడంఅందరిని ఆకట్టుకుంటోంది. ఆశిష్ మాసీవ్ లుక్‌లో డ్రమ్మర్‌గా కనిపిస్తున్న తీరు ప్రాజెక్ట్‌పై అందరిలోనే ఆసక్తిని రేకెత్తిస్తోంది. టైటిల్‌తో పాటు క్యాప్షన్ కూడా ఇంట్రెస్ట్‌ని క్రియేట్ చేస్తోంది. %-%గాడ్ ఘటీతో ఘటీ మగర్ నవాబి నా ఘటీ%-% అనే క్యాప్షన్‌ని చూస్తుంటే ఈ సారి ఆశిష్ పక్కా రూటెడ్ స్టోరీతోకంటెంట్ రా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడని స్పష్టమవుతోంది. అంతే కాకుండా ఆశిష్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్, క్యాప్షన్‌ని బట్టి ఈ మూవీ పక్కా తెలంగాణ స్లాంగ్‌తో సాగుతుందని తెలుస్తోంది. తెలంగాణ నేపథ్య కథలతో విజయాలు అందుకుంటున్న దిల్ రాజు మరో సారి అదే స్లాంగ్‌ని, అదే నేపథ్యాన్ని ఆశిష్ కోసం ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. ఇండియన్ సినిమాల్లో ఇంత వరకు ఎవరూ టచ్ చేయని నేపథ్యంలో రానున్న ఈ మూవీ ఆశిష్‌కు హీరోగా సరికొత్త ఇమేజ్‌ని అందించడం ఖాయం అని మేకర్స్ భావిస్తున్నారు. సరికొత్త నేపథ్యంలో విభిన్నమైన కథగా రూపొందనున్న ఈ మూవీ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.

## ప్రభాస్ 'స్పిరిట్' కౌంట్‌డౌన్:

## లైనప్‌లో మార్పు లేదు!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాల కోసం అభిమానులు ఏ స్థాయిలో ఎదురుచూసగున్నారో.ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అతని లైనప్‌లో 'ది రాజా సాబ్', 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాలు ఉన్నాయి.

'స్పిరిట్' సినిమా కోసం ఫ్యాన్స్ ఎక్కువగా ఎగ్జైట్ అవుతున్నారు. సందీప్ రెడ్డి వంగ డైరెక్షన్‌లో తెరకెక్కే ఈ కాప్ యాక్షన్ డ్రామా, ప్రభాస్‌ను ఇంటెన్స్ రోల్‌లో చూపించనుంది. ఈ సినిమా షూటింగ్, రిలీజ్ గురించి అభిమానుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. అయితే, లైనప్‌లో మార్పులు ఉంటాయనే రూమర్స్ ఫ్యాన్స్‌ను కొంత టెన్షన్‌లో పడేశాయి. 'ది రాజా సాబ్' సినిమా షూటింగ్ దాదాపు పూర్తయింది, ఇది సెప్టెంబర్ 2025లో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఈ హారర్ కామెడీ జోనర్‌లో మారుతి డైరెక్షన్‌లో వస్తున్న సినిమా, ప్రభాస్‌ను డబుల్ రోల్‌లో చూపిస్తుంది. ఆ తర్వాత 'ఫౌజీ' హను రాఘవపూడి డైరెక్షన్‌లో 1940ల నేపథ్యంలో రూపొందుతోంది. ఈ యాక్షన్ డ్రామా 2026లో రావొచ్చు. ప్రభాస్ షెడ్యూల్ బిజీగా ఉండటంతో 'స్పిరిట్' ఆలస్యం అవుతుందని కొందరు అనుకున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభాస్ లైనప్ గురించి తాజా అప్‌డేట్ బయటకొచ్చింది. నిర్మాత భూషణ్ కుమార్ 'స్పిరిట్' సినిమా గురించి కీలక సమాచారం షేర్ చేశాడు. ఈ సినిమా షూటింగ్ మరో 2-3 నెలల్లో మొదల వుతుందని, అంటే జూలై లేదా ఆగస్టు 2025లో స్టార్ట్ అవుతుందని కన్ఫర్మ్ చేశాడు.

అలాగే, ప్రభాస్ సినిమాల లైనప్‌లో ఎలాంటి మార్పులు లేవని, 'ది రాజా సాబ్', 'ఫౌజీ' తర్వాత 'స్పిరిట్' రాబోతుందని క్లారిటీ ఇచ్చాడు. ఈ అప్‌డేట్‌తో ఫ్యాన్స్‌లో టెన్షన్ తగ్గి, ఎగ్జైట్‌మెంట్ మళ్లీ పెరిగింది. 'స్పిరిట్' సినిమా టీ సిరీస్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. సందీప్ రెడ్డి వంగ స్టైల్‌లో ఇంటెన్స్ యాక్షన్, ఎమోషన్స్‌తో నిండి ఉంటుందని అంటున్నారు.

ఈ సినిమాలో ప్రభాస్ స్టైలిష్ కాప్ రోల్‌లో కనిపించనున్నాడు. హీరోయిన్‌గా ఒకరిద్దరు పేర్లు వినిపిస్తున్నా ఇంకా ఫైనల్ కాలేదు, విలన్‌గా అర్జున్ రాంపాల్ నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా 2026 సమ్మర్‌లో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ ఫ్యాన్స్ 'స్పిరిట్' కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. మొత్తంగా, ప్రభాస్ లైనప్‌లో మార్పులు లేవని, 'స్పిరిట్' షూటింగ్ త్వరలో మొదలవనుందని తెలియడంతో ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. 'ది రాజా సాబ్', 'ఫౌజీ' తర్వాత 'స్పిరిట్'తో బాక్సాఫీస్ షేక్ చేయడానికి ప్రభాస్ సిద్ధమవుతున్నాడు. మరి ఈ సినిమా ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.




Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana. Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin: 501505, Rangareddy District/Hyderabad City, Telangana. E-mail: prabhathasuryudunewsdesk@gmail.com PRGI Reg No : TGTEL/25/A0555